# ప్రజా గొంతుక

తెలుగు డిజిటల్ పత్రిక

ఎడిటర్: గుండ రాజు

చీఫ్ ఎడిటర్: చింతల మధుకృష్ణ








తెలంగాణ ఆంధ్ర ప్రదేశ్ సంచిక: 540 (కంప్లిమెంటరీ కాపీ) పేజీలు :12 గురువారం 27 ఫిబ్రవరి 2025 DIGITAL EDITION


# మోదీతో రేవంత్ భేటీ.

## గంటసేపు కీలక చర్చ

ప్రజా గొంతుక డెస్క్ ప్రధానమంత్రి నరేంద్ర మోదీతో తెలంగాణ ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి బుధవారం ఉదయం భేటీ అయ్యారుక్రమంలో ముందుగా నిర్దేశించిన షెడ్యూల్ మేరకు బుధవారం ఉదయం 11 గంటలకు ప్రధాని మోదీ అధికారిక నివాసం చేరుకున్న రేవంత్%ా% అక్కడే మోదీతో భేటీ అయ్యారు. ఈ ఇద్దరు నేతల భేటీ గంటకు పైగానే కొనసాగింది. కాంగ్రెస్ పార్టీకి చెందిన ఓ సీఎంతో మోదీ గంటకు పైగానే భేటీ కావడం గమనార్హం.ఈ భేటీలో భాగంగా తెలంగాణ ప్రభుత్వానికి కేంద్రం నుంచి సహకారం గురించి రేవంత్ ప్రదానంగా ప్రస్తావించినట్లు సమాచారం. మెట్రో రైలు విస్తరణ ప్రాజెక్టు, రీజనల్ రింగ్ రోడ్డు (ఆర్ఆర్ఆర్), మూసీ పునరుజ్జీవం, ఫ్యూచర్ సిటీ వంటి ప్రాజెక్టులకు కేంద్రం నుంచి రాష్ట్రానికి ఇతోదిక సహకారం అవసరమని రేవంత్ చెప్పారట. అంతేకాకుండా రాష్ట్ర ప్రభుత్వానికి పలు పద్దుల కింద కేంద్రం నుంచి విడుదల కానున్న నిధులను కూడా ప్రస్తావించిన రేవంత్%ా% నిధుల సత్వర విడుదల కోసం మోదీని ప్రత్యేకంగా అభ్యర్థించినట్లు సమాచారం. రేవంత్ అభ్యర్థనలకు మోదీ నుంచి సానుకూల స్పందన లభించిందని సీఎంఓ వర్గాలు తెలిపాయి.



## ఇందిరమ్మ ఆత్మీయ భరోసా


# నిధులు విడుదల

ప్రజా గొంతుక డెస్క్ ఉపాధి కూలీలకు తెలంగాణ ప్రభుత్వం శుభవార్త చెప్పింది. ఉపాధి కూలీలకు ఇందిరమ్మ ఆత్మీయ భరోసా నిధులు విడుదల చేసింది.ఎన్నికల కోడ్ అమల్లో లేని ఉమ్మడి రంగారెడ్డి, ఉమ్మడి మహబూబ్ నగర్ జిల్లాల్లో ఉపాధి కూలీలకు ఇందిరమ్మ ఆత్మీయ భరోసా పథకం నిధులు జమ చేస్తున్నారు. రాష్ట్ర (%ుప్రశ్రీుఅస్త్రుఋ%) ప్రభుత్వం జనవరి 26న ఇందిరమ్మ ఆత్మీయ భరోసా పథకం ప్రారంభించడం తెలిసిందే.ప్రతి మండలంలోని ఒక పైలెట్ గ్రామంగా ఎంచుకుని గ్రామ సభలు నిర్వహించి ఉపాధి కూలీల ఖాతాల్లో ప్రభుత్వం నిధులు జమ చేసింది. మొత్తం 18,180 మంది కూలీల ఖాతాల్లో 6 వేల చొప్పున జనవరిలో జమ చేసింది. ఆ తర్వాత శాసన మండలి ఎన్నికలు (టీచర్ ఎమ్మెల్సీ, గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ స్థానాలు)తో ఎన్నికల కోడ్ అమల్లోకి రావడంతో ఇందిరమ్మ ఆత్మీయ భరోసా నిధుల విడుదలకు బ్రేక్ పడింది. అయితే ఎన్నికల కోడ్ అమలులో లేని జిల్లాలకు నిధులు విడుదల చేయాలని మంత్రి సీతక్క రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి విజ్ఞప్తి చేశారు. దీంతో ఉమ్మడి మహబూబ్ నగర్, రంగారెడ్డి జిల్లాలకు ఇందిరమ్మ ఆత్మీయ భరోసా నిధులు విడుదలయ్యాయి.



# రాజ్యసభకు ఆప్ చీఫ్ కేజ్రీవాల్?

ప్రజా గొంతుక డెస్క్ అసెంబ్లీలో ప్రతిపక్ష నేతగా మాజీ ముఖ్యమంత్రి అతిశీ వ్యవహరిస్తున్నారు. ఇక ఢిల్లీ పాలిటిక్స్‌లో కేజ్రీవాల్ రోల్ ఏమిటన్న దానిపై సర్వత్రా చర్చ జరుగుతోంది. ప్రభుత్వాన్ని ఎలా ఇరుకున పెట్టాలో తమ ఎమ్మెల్యేలకు దిశానిర్దేశం చేస్తూ ఉండిపోతారా? లేక తిరిగి యాక్టివ్ పాలిటిక్స్‌లోకి ఎంట్రీ ఇస్తారా? అన్నది తెలియాల్సి ఉంది.ఈ నేపథ్యంలో మరో వార్త బయటకు వచ్చింది. పంజాబ్ రాష్ట్రం లూధియానా వెస్ట్ అసెంబ్లీ స్థానం నుంచి రాజ్యసభ ఎంపీ సంజీవ్ అరోరా పోటీ చేస్తారని ఫిబ్రవరి 26న ఆప్ ప్రకటన విడుదల చేసింది. గతంలో ఈ స్థానం నుంచి గెలిచిన ఆప్ ఎమ్మెల్యే గురుప్రీత్ బస్సీ గోగి చనిపోవడంతో ఇక్కడ ఉప ఎన్నిక జరగాల్సి ఉంది. సంజీవ్ అరోరాను తప్పించి ఆయన స్థానంలో కేజ్రీవాల్‌ను రాజ్యసభకు పంపాలన్న ఆలోచనతోనే ఇలా చేస్తున్నారని బీజేపీ ఆరోపిస్తోంది. బీజేపీ ఐటీ సెల్ అధినేత అమిత్ మాల్వియా స్పందిస్తూ.. "కేజ్రీవాల్ ఓడిపోయాక రాజ్యసభకు వెళ్లాలనుకుంటున్నారు. అందుకే ఈ వ్యూహం. రాజ్యసభ స్థానం ఖాళీ చేసినందుకు ప్రతిగా అరోరా మంత్రి పదవి దక్కే అవకాశం ఉంది? అని మాల్వియా అనుమానం వ్యక్తం చేశారు.



# నేను బీఆర్ఎస్‌లోనే ఉన్నా"

ప్రజా గొంతుక డెస్క్ గద్వాల అసెంబ్లీ నియోజకవర్గంలో రాజకీయాలు హాట్ టాపిక్గా మారాయి. గత అసెంబ్లీ ఎన్నికల్లో బీఆర్ఎస్ నుంచి పోటీ చేసి ఎమ్మెల్యేగా గెలిచిన బండ్ల కృష్ణ మోహన్ రెడ్డి ఇటీవల కాంగ్రెస్లో చేరిన సంగతి తెలిసిందే.కానీ తాను బీఆర్ఎస్లోనే ఉన్నానని.. కాంగ్రెస్ నేతలు, కార్యకర్తలు తన వ్యక్తిత్వాన్ని దెబ్బతీశారంటూ పోలీసులకు ఫిర్యాదు చేసిన ఘటన ఆలస్యంగా వెలుగులోకి వచ్చింది. పార్టీ మారిన ఎమ్మెల్యేలపై అనర్హత వేటు పడుతుందనే భయంతో ఆయన బీఆర్ఎస్లోనే ఉన్నానని చెప్పుకుంటున్నారా ? అని సంచలనం రేపుతోంది.పోలీసులకు చేసిన ఫిర్యాదులో బండ్ల కృష్ణ మోహన్ రెడ్డి ఈ విధంగా పేర్కొన్నారు. " నేను గద్వాల ఎమ్మెల్యే బి.బండ్ల కృష్ణ మోహన్ రెడ్డిని. ప్రస్తుతం బీఆర్ఎస్ పార్టీకి ప్రాతనిధ్యం వహిస్తున్నాను. గద్వాల్ టౌన్లోని పబ్లిక్ ప్రాంతాల్లో అనధికారికంగా నా ఫోటోను ఫ్లెక్సిల్లో వేశారు. నేను బీఆర్ఎస్ నుంచి గెలిచినప్పటికీ కొందరు కావాలనే కాంగ్రెస్ పార్టీతో ఉన్నట్లు ఫ్లెక్సీలు ఏర్పాటు చేసినట్లు నా దృష్టికి వచ్చింది. ఇలాంటి చర్య కేవలం తప్పుదోవ పట్టించడమే కాదు, ప్రజల్లో నా గురించి గందరగోళం సృష్టించి, తప్పుదారి పట్టించడమే. ఎన్నికలు జరిగినప్పటి నుంచి నేను బీఆర్ఎస్లోనే ఉన్నాను. నాపై ఇలా తప్పుడు ప్రచారం చేసిన వాళ్లపై చర్యలు తీసుకోవాలని కోరుతున్నానని" బండ్ల కృష్ణ మోహన్ రెడ్డి రాసుకొచ్చారు. ఫిబ్రవరి 11న ఆయన పోలీసులకు చేసిన ఫిర్యాదు తాజాగా వెలుగులోకి వచ్చింది.



# విజయ్‌ను గెలిపిస్తా..

ప్రజా గొంతుక డెస్క్ మాజీ ఎన్నికల వ్యూహకర్త ప్రశాంత్ కిశోర్ మరోసారి తన అసలైన పనిలో యాక్టివేట్ అయ్యారు. తమిళనాడుకు చెందిన నటుడు విజయ్ ఏర్పాటు చేసిన టీవీకే పార్టీకి స్పెషల్ అడ్వైజర్గా వ్యవహరిస్తానని ప్రకటించారు. 2026 అసెంబ్లీ ఎన్నికల్లో టీవీకేను గెలిపించి తీరుతానని పీకే వెల్లడించారు. "వచ్చే ఏడాది జరిగే ఎన్నికల్లో టీవీకేను గెలిపించడం ద్వారా తమిళనాడులో నా తోటి బిహారీ ధోనీని పాపులారిటీలో దాటేస్తాను" అని ఆయన తెలిపారు. బుధవారం చెన్నైలో జరిగిన టీవీకే తొలి వార్షికోత్సవాల్లో ఆయన ఈ కామెంట్స్ చేశారు. కేంద్ర ప్రభుత్వంపైనా పీకే విరుచుకుపడ్డారు. గుజరాత్ మోడల్ కంటే తమిళనాడు మోడలే దేశానికి ఆదర్శప్రాయంగా ఉంటుందన్నారు. దేశంలోని 20 శాతం మంది ప్రజలు భయం, ఆందోళనలో ఉంటే, ప్రధానమంత్రి మోడీ చెబుతున్న వికసిత భారత్ ఎలా సాధ్యమవుతుందని ఆయన ప్రశ్నించారు. తమిళనాడు ప్రజలు ఎన్నడూ మతతత్వాన్ని సమర్థించలేదని తెలిపారు.



# టన్నెల్ వర్క్ లలో నిష్ణాతులతో సమీక్ష సమావేశం నిర్వహించిన మంత్రులు ఉత్తమ్, కోమటిరెడ్డి

ప్రజా గొంతుక న్యూస్ ప్రతినిధి / అచ్చంపేట :-



ఎస్ఎల్బిసి సొరంగ మార్గం నుండి,శ్రీశైలం ఎడమ కాలువ నిర్మాణ పనుల్లో జరిగిన ప్రమాద సంఘటనలో చిక్కుకున్న ఎనిమిది మందిని సురక్షితంగా తీసుకురావడానికి చర్యలను ప్రభుత్వం ముమ్మరం చేసింది. ఎంతటి ఉన్నతస్థాయి పరిజ్ఞానైనా ఉపయోగించి సొరంగంలో చిక్కుకున్న వారిని బయటకు తీసుకురావాలన్న రాష్ట్రముఖ్యమంత్రి గారి ఆదేశానుసారం న్యూఢిల్లీలోని బోర్డర్స్ రోడ్స్ ఆర్గనైజేషన్,టన్నెల్ వర్క్ లో నిష్ణాతులైన వారిని ప్రత్యేకంగా పిలిపించారు.బుధవారం ఉదయం సంఘటన స్థలానికి చేరుకున్న రాష్ట్ర నీటి పారుదల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి, రోడ్లు భవనాల శాఖ మంత్రి కోమటి రెడ్డి వెంకట రెడ్డి,జడ్చర్ల శాసన సభ్యులు అనిరుద్ రెడ్డి,రాష్ట్ర ప్రభుత్వ విపత్తుల నిర్వహణ శాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి అరవింద్ కుమార్,జిల్లా కలెక్టర్ బాదావత్ సంతోష్ జిల్లా ఎస్పీ వైభవ్ గైక్వాడ్ రఘునాథ్, టీఎస్ ఎస్పీడీసీఎల్ సిఎండి ముషరఫ్ అలీ,లు సహాయ చర్యలపై సమీక్ష సమావేశం నిర్వహించారు. ఢిల్లీ నుంచి వచ్చిన ఆర్మీ అధికారులు కల్నల్ బ్లాక్ స్మిత్ మెహ్రా లెఫ్టినెంట్ కల్నల్ హార్పల్, ఎన్డీఆర్ఎఫ్ డి.ఐ.జి మోహెస్సెన్ షహది, ఎన్డీఆర్ఎఫ్ కమాండెంట్ ప్రసన్న, నేవీ అధికారి వికె ప్రసాద్,రాబిన్సన్ టన్నెల్ అధికారి గ్లెన్, ర్యాట్ మైనర్స్ బృందం ప్రతినిధి ఫిరోజ్ కురేషి ఈసమీక్ష సమావేశంలో పాల్గొన్నారు. టన్నెల్ లోపల జరుగుతున్న సహాయక చర్యలను మంత్రులు సమీక్షించారు. డిబిఎం వరకు చేరే మార్గాలను సహాయక బృందాలు పర్యవేక్షిస్తున్నట్లు మంత్రులకు అధికారులు వివరించారు. సహాయక చర్యలకు ఆటంకంగా వున్న బురద నీటిని తొలగించేందుకు చర్యలు తీసుకుంటున్నట్లు తెలిపారు.

# ఏం. ఎల్. సి. ఎన్నికలు సజావుగా జరపాలి. కామారెడ్డి జిల్లా కలెక్టర్. ఆశీష్ సంఘ్వాన్

ప్రజాగొంతుక కామారెడ్డి. ప్రతినిధి. కరుణాకర్.






ఏం.ఎల్.సి. ఎన్నికలు సజావుగా ఎన్నికల నిబంధనల మేరకు నిర్వహించాలని జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్ అన్నారు. ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో ఏర్పాటుచేసిన డిస్ట్రిబ్యూషన్ కేంద్రాన్ని కలెక్టర్ బుధవారం సందర్శించారు. ఈ నెల 27 న జరుగనున్న మెదక్ నిజామాబాద్ ఆదిలాబాద్ కరీంనగర్ పట్టభద్రుల, ఉపాధ్యాయ నియోజక వర్గాల ఎన్నికలను ప్రశాంతంగా నిర్వహించాలని తెలిపారు. 8 రూట్లలో 54 పోలింగ్ కేంద్రాల్లో ఎన్నికలు నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. ఎన్నికలు నిర్వహణకు 48 మంది ప్రెసిడింగ్ అధికారులు, 48 మంది సహాయ ప్రెసైడింగ్ అధికారులు, 116 మంది ఒపిఒ లను, 52 మంది మైక్రో పరిశీలకులను నియమించడం జరిగిందని తెలిపారు. ఏం.ఎల్.సి.పట్టభద్రుల నియోజక వర్గానికి 29 పోలింగ్ కేంద్రాల్లో 16410 మంది ఓటర్లు ఉండగా ఇందులో 11616 మంది పురుషులు, 4793 మంది మహిళలు, ఒక థర్డ్ జెండర్, ఉపాధ్యాయ నియోజక వర్గంలో 25 పోలింగ్ కేంద్రాల్లో 2011 మంది ఓటర్లు కాగా, ఇందులో 1307 మంది పురుషులు, 704 మంది మహిళలు తమ ఓటు హక్కు వినియోగించుకోనున్నరని తెలిపారు.పోలింగ్ సిబ్బందికి అందించిన పోలింగ్ మెటీరియల్ ను పరిశీలించుకోవాలి, బ్యాలెట్ పత్రాలు, మెటీరియల్, బ్యాలెట్ బాక్స్ , తదితర సామాగ్రి లను భద్రంగా పోలింగ్ కేంద్రాలకు తీసుకొన్ని వెళ్లాలని తెలిపారు. పోలింగ్ రోజున ఉదయం 8 గంటల నుండి సాయంత్రం 4 గంటల వరకు పోలింగ్ నిర్వహించాలని, ప్రతీ రెండు గంటలకు ఒకసారి పోలింగ్ శాతాన్ని తెలియపరచాలనీ అన్నారు. ఈ కార్యక్రమంలో సబ్ కలెక్టర్ కిరణ్మయి, అదనపు కలెక్టర్లు వి.విక్టర్, శ్రీనివాస్ రెడ్డి, ఆర్డీఓ ప్రభాకర్, సీపీఓ రాజారాం, పలు శాఖల అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

# మధిర సేవా సమితి ఆధ్వర్యంలో ఆదరణ సేవా ఫౌండేషన్ లో అన్నదానం.

ప్రజా గొంతుక న్యూస్ /మధిర ప్రతినిధి ఇరుగు పుల్లారావు




వేముల నవీన్ కుమార్-పూజిత రాణిల వివాహ వార్షికోత్సవ వేడుకల సందర్భంగా అన్నదాన కార్యక్రమంమధిర సేవా సమితి నూతన కమిటీ ఏర్పడినాక తొలి కార్యక్రమం కావడంతో భారీగా హాజరైన సభ్యులు.మధిర సేవా సమితి కార్యదర్శి మరియు తెలుగు ప్రభ రిపోర్టర్ వేముల నవీన్ కుమార్-పూజిత రాణి దంపతుల వివాహ వార్షికోత్సవం సందర్భంగా మధిర సేవా సమితి ఆధ్వర్యంలో ఆదరణ సేవా ఫౌండేషన్ లో అనాధలకు అన్నదాన కార్యక్రమం నిర్వహించారు.ఈ సందర్భంగా సేవా సమితి సభ్యులు నవీన్ కుమార్ దంపతులకు శాలువా కప్పి స్వీట్స్ తినిపించారు. అనంతరం సేవా సమితి సభ్యులు దంపతులకు శుభాకాంక్షలు తెలిపారు. మధిర సేవా సమితి సభ్యులు మాట్లాడుతూ శివరాత్రి పర్వదినాన పేదలకు అన్నదానం నిర్వహించడం గొప్ప విషయమని ఈ సందర్భంగా దంపతులను అభినందించారు. పేదల కోసం ఇలాంటి కార్యక్రమాలు విరివిగా చేయాలని వారు కోరారు. ఈ కార్యక్రమంలో మధిర సేవ సమితి అధ్యక్షులు పల్లపోతుల ప్రసాదరావు ప్రధాన కార్యదర్శి మువ్వా రామకృష్ణ, ఆర్గనైజింగ్ కార్యదర్శి జంగా నరసింహారెడ్డి కోశాధికారి లింగంపల్లి అప్పారావు, ఉపాధ్యక్షులు చల్లా సత్యనారాయణ, కస్తాల సతీష్, ప్రోగ్రాం చైర్మన్ ఎస్కే సైదా ప్రచార కార్యదర్శులు బాణాల శంకరాచారి ఆడిట్ కమిటీ చైర్మన్ ఏలూరు దుర్గాప్రసాద్, రంగిశెట్టి శ్రీనివాసరావు, దాచేపల్లి రాము, నంబూరి మురళి సుగ్గల శ్రీనివాస్ గండూరి రాంబాబు తదితరులు పాల్గొన్నారు.

# రాష్ట్ర ప్రజలు సుబీక్షంగా ఉండాలి

మధిర శివాలయంలో రాష్ట్ర ప్రభుత్వం,రాహుల్ గాంధీ పేరిట పూజలు.

ప్రజా గొంతుక న్యూస్/ మధిర ప్రతినిధి ఇరుగు పుల్లారావు



జాతరలో చిన్న నాటి మిత్రులతో కలసి మిఠాయిలు కొనుక్కొని సందడి మహాశివరాత్రి వేడుకల్లో డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క మల్లు రాష్ట్ర ప్రజలు సుబీక్షంగా ఉండాలని, ప్రపంచం లో తెలుగు ప్రజలు ఎక్కడ ఉన్నా వారంతా క్షేమం గా ఉండాలని ఆ శివపార్వతులను వేడు కున్నట్టు డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క మల్లు అన్నారు. ఆయన శ్రీమతి మల్లు నందినితో కలిసి స్వగ్రామమైన వైరా మండలం స్నానాల లక్ష్మీపురం లోని పురాతన శివాలయం లో మధిర నియోజకవర్గ కేంద్రంలో నీ శివాలయం లో పూజ కార్యక్రమాలు నిర్వహించారు. శివరాత్రి పండుగ సందర్భంగా రాష్ట్ర ప్రభుత్వం, దేశ ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీ తండ్రి రాజీవ్ గాంధీ కుటుంబం పేరిట దేవాలయాల్లో పూజలు చేయించారు. ప్రజాసంక్షేమ కార్యక్రమాలు అమలు చేస్తున్న ప్రభుత్వానికి శివపార్వతుల ఆశీస్సులు ఉండాలని ఆయన పూజలు నిర్వహించారు. స్వగ్రామమైన స్నానాల లక్ష్మీపురంలో శివపార్వతుల పూజ అనంతరం జాతరలో ఏర్పాటుచేసిన దుకాణాల్లో చిన్ననాటి మిత్రులతో కలిసి కలియతిరిగారు. మిఠాయిలు కొనుగోలు చేసి మిత్రులకు పంచుతూ ఆనందంగా గడిపారు.

# మహాశివరాత్రి పండుగ కు ముస్తాబైన శ్రీ రాజరాజేశ్వర స్వామి దేవాలయం , గుండం - తిమ్మాపూర్ ( పాఖాల )

వరంగల్ జిల్లా : చెన్నారావుపేట మండలం ప్రతినిధి ,( ప్రజా గొంతుక న్యూస్ ) , 26 ఫిబ్రవరి 2025 .



మహబూబాబాద్ జిల్లా , కొత్తగూడ మండలం లోని గుండం తండా సమీపంలోని శ్రీ రాజరాజేశ్వర దేవస్థానం , గుండం . మహాశివరాత్రి పర్వదినాన్ని పురస్కరించుకొని ఉత్సవాలు నిర్వహిస్తున్నట్లు దేవాలయ కమిటీ తెలిపింది. బుధవారం మహాశివరాత్రి సందర్భంగా ఉదయం నుండే పూజా కార్యక్రమాలు మొదలవుతాయని , సాయంకాలం ఉత్సవాలకు హాజరైన భక్తులచే లింగాభిషేకం నిర్వహించడం జరుగుతుందని, ఈనెల 25, 26 , 27 తేదీలలో మహాశివరాత్రి జాతర నిర్వహించబడుతుందని, 26 తేదీ నుండి పూజలు, 4 రోజులపాటు భజనలు, సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించబడతాయని, అధిక సంఖ్యలో భక్తులు పాల్గొని పుణ్యమైన గుండం చెరువులో స్నానమాచరించి స్వామివారి కృపకు పాత్రులు కావాలని, ఆలయ ఉత్సవాలలో భాగంగా జాగారాలు ఉండే భక్తుల కోసం సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించబడతాయని , ఆలయానికి వచ్చిన భక్తులందరికి ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా పలు సౌకర్యాలు ఏర్పాటు చేసినట్లు ఆలయ కమిటీ వెల్లడించింది. చుట్టుపక్కల ఉన్న గ్రామాలతో పాటు నర్సంపేట నుండి చాలామంది భక్తులు పెద్ద మొత్తంలో గుడిని దర్శించుకోవడానికి ప్రతి సంవత్సరం వస్తుంటారని, కొత్తగూడ మండల ప్రజలు మరియు చుట్టుపక్కల గ్రామాల ప్రజలందరూ మహాశివరాత్రి ఉత్సవాలలో పాల్గొనాలని కోరారు.

# కాంప్లెక్స్ స్థాయి బాలమేల వేదిక ఎంపి యుపి ఎస్ ఉప్పాక

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా పినపాక మండలం




ఉప్పాక గ్రామంలో ప్రాథమి కొన్నంత పాఠశాల నందు ఎఫ్ ఎల్ ఎన్ బాలమేల ను కాంప్లెక్స్ (హెచ్ఎం) రమణ 'మంగళవారం రోజున నిర్వహించటం జరిగింది మండలంలోని అన్ని ప్రభుత్వ స్కూళ్లు గోవిందపురం, తోగ్గడెం, గోపాలరావుపేట, (యుపి ఎస్ )పినపాక, మడతన కుంట, బందగిరి నగరం, సితంపేట, ఉప్పాక ఎన్టీఆర్ కాలనీ, సీతారాంపురం, బొమ్మ రాజు పల్లి, పెంటన్నగూడెం, స్కూల్ పిల్లలకు ఒకటవ తరగతి నుండి ఐదవ తరగతి,వరకు ప్రాథమిక ప్రాథమికొన్నత పాఠశాల,ఉప్పాక నందు పిల్లలకు పరీక్ష నిర్వహించడం జరిగింది, అనంతరం పిల్లలు ఎలా చదువుతున్నారు.వాళ్ల ఆక్టివిటీ ఎలా ఉన్నదని ఒక్కొక్కరిని అడిగి ఎఫ్ ఎల్ ఎన్ కాంప్లెక్స్ (హెచ్ ఎం )రమణ తెలుసుకున్నారు.పినపాక మండల కాంప్లెక్స్ (హెచ్ ఎం )రమణ మాట్లాడుతూ, గత సంవత్సరం కంటే ఈ సంవత్సరం పిల్లలు చదువులో చాలా యాక్టివ్ గా ఉన్నారని , ప్రైవేట్ స్కూల్ కంటే ఏమాత్రం తీసుకోకుండా పిల్లలకు చదువు నేర్పించాలని అన్నారు, వచ్చే సంవత్సరం అన్ని స్కూళ్లలో పిల్లల స్ట్రెంత్ పెంచాలని పేరెంట్స్ మీటింగ్ ద్వారా పిల్లల తల్లిదండ్రులకు ప్రభుత్వ స్కూలు గురించి అవగాహన కల్పించాలని తెలియజేశారు,అనంతరం పిల్లలకు పరీక్ష నిర్వహించాగా ఎక్కువ మార్కులు సాధించిన పిల్లలను ఎంపిక చేసి కాంప్లెక్స్ ఎఫ్ ఎల్ ఎం (హెచ్ ఎం) రమణ గిఫ్టులను పిల్లలకు అందజేయడం జరిగింది, మండలంలోని ప్రథమ స్థానంలో మండల పరిషత్ ప్రాథమి కొన్నంత పాఠశాల ఉప్పాక పాఠశాల ను ఎన్ను కోవడం జరిగింది, అన్ని స్కూల్లో కంటే ఉప్పాక పాఠశాల ప్రథమ స్థానం పొందినందుకు (హెచ్ ఎం ) సుభద్ర చాలా సంతోషకరమని అన్నారు, కాంప్లెక్స్ స్థాయి వేదికకు సహకరించిన ప్రతి స్కూల్ టీచర్స్ కి (హెచ్ ఎం) సుభద్ర ధన్యవాదాలు తెలియజేశారు , ఈ కార్యక్రమంలో కాంప్లెక్స జడ్పీఎస్ఎస్ అసిస్టెంట్ సెక్రటరీ నరసింహారావు, ఎల్ ఎఫ్ ఎల్ దేవేందర్, ఉపాధ్యాయులు ఉపాధ్యాయనీలు పాల్గొన్నారు..

# శ్రీశ్రీశ్రీ జోగులాంబ,బాల బ్రహ్మేశ్వరస్వామి,ఆలయ ప్రాంగణంలో...

వివేకానందయూత్,ఆధ్వర్యంలో చలివేంద్రం ఏర్పాటు.

ప్రజా గొంతుక న్యూస్ జిల్లా స్టాప్ రిపోర్టర్ జోగులాంబ గద్వాల.

మహాశివరాత్రిపర్వదినంసందర్భంగా,అలంపూర్,పట్టణంలోని,శ్రీశ్రీశ్రీ జోగులాంబ,బాలబ్రహ్మేశ్వరస్వామిఆలయప్రాంగణంలోభక్తులకొరకువివేకానంయూత్,ఆధ్వర్యంలో ఆర్థిక సహాయం చేసినదాతలసహకారంతోప్రసాదంమజ్జిగచలివేంద్రకేంద్రంనుఏర్పాటుచేసినట్లువివేకానందయూత్అధ్యక్షులుబుజ్జితెలిపారు. ఈ,కార్యక్రమానికిఅలంపూర్ మండల రెవెన్యూ అధికారిఎన్.మంజులముఖ్యఅతిథిగా,హాజరయ్యారు.అనంతరంఆమెచేతులమీదుగారిబ్బన్,నుకట్,చేసి,చలివేంద్రంనుప్రారంభించారు.ఈ,సందర భంగామంజులమాట్లాడుతూ,సమాజానికి సేవా కార్యక్రమాలు అందించినప్పుడేమంచి గుర్తింపువస్తుందనియూత్,సభ్యులకుఆమెసూచించారు.ఈ,కార్యక్రమంలోవివేకానందయూత్,ఉపాధ్యక్షురాలుకామాక్షి,ప్రధానకార్యదర్శిసంజీవనా యుడు,ముస్తఫా,వెంకటేష్, మనోహర్,ఆనంద్,బాబు,రంగస్వామి,శివ, శేఖర్, రాము,మహేష్ తదితరులుపాల్గొన్నారు



## మహాశివరాత్రి సందర్భంగా సీతంపేట గ్రామంలో శ్రీ రాజరాజేశ్వర స్వామి ని దర్శించుకున్న ఎమ్మెల్యే శ్రీ పాయంవెంకటేశ్వర్లు గారు.

ప్రజా గొంతుక ప్రతినిధి శ్రీనివాస్ గౌడ్.



తేదీ. 26. 2. 2025 పినపాక మండలం. భద్రాద్రి కొత్తగూడెం జిల్లా పినపాక మండలం సీతంపేట గ్రామంలో శ్రీ రాజ రాజేశ్వర స్వామిని దర్శించుకుని ప్రత్యేక పూజలు, నిర్వహి ంచి. తీర్థ ప్రసాదాలు స్వీకరించిన ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు గారు. ఈ కార్యక్రమంలో మండల నాయకులు గుడిసెల రామ నాథం గారు గ్రామస్తులు కార్యకర్తలు భక్తులు పాల్గొన్నారు.

## ఘనంగా ఎంపి కొండా విశ్వేశ్వర్ రెడ్డి జయంతి వేడుకలు

జెకెఎంఆర్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో 13 మంది టెన్త్ క్లాస్ టాప్ విద్యార్థిని, విద్యార్థులకు ఒక్కరికి 2500/- రూపాయల చెక్కులు పంపిణీ. రాష్ట్ర కార్యవర్గ సభ్యులు కరణం ప్రహ్లాద్ రావు. కుల్కచర్ల, ప్రజా గొంతుక (ఘంటసాల పెంటయ్య):



కులకచర్ల మండల కేంద్రంలో భారత ప్రభుత్వ విప్ చేవెళ్ల పార్లమెంట్ సభ్యులు కొండా విశ్వేశ్వర్ రెడ్డి జన్మదిన వేడుకలు మండల పార్టీ అధ్యక్షులు గుడాల వెంకటేష్,జకెఎంఆర్ ఫౌండేషన్ రిసోర్స్ పర్సన్ రామచంద్రయ్య ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు.విశ్వేశ్వర్ రెడ్డి పుట్టినరోజు సందర్భంగా జెకెఎంఆర్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో 13 మంది టెన్త్ క్లాస్ టాప్ విద్యార్థిని, విద్యార్థులకు ఒక్కరికి 2500/- రూపాయల చెక్కులు రాష్ట్ర కార్యవర్గ సభ్యులు కరణం ప్రహ్లాద్ రావు పంపిణీ చేసినారు.ఈ సందర్భంగా ప్రహ్లాద్ రావు మాట్లాడుతూ పుట్టినరోజు వేడుకలు చాలా మంది మార్బలంతో, వందల కార్లు ర్యాలీలు తీసే నాయకులను మనం చూస్తూ ఉంటాం. కానీ సాదాసీదాగా బీద విద్యార్థులకు ప్రతి సంవత్సరం సహాయం చేస్తూ ఆదుకునే వ్యక్తి విశ్వేశ్వర్ రెడ్డి యని అన్నారు. తర్వాత టెలికాం అడ్వైజర్ కమిటీ మెంబర్ గణపురం వెంకటయ్య గౌడ్,దిశ అడ్వైజర్ కమిటీ మెంబర్ డాక్టర్ జానకిరామ్,జిల్లా కార్యవర్గ సభ్యులు గాదె మహిపాల్ ముదిరాజ్,చంద్ర లింగం, శ్రీశైలం పలువురు నాయకులు మాట్లాడుతూ అనుక్షణం చేవెళ్ల అభివృద్ధి ఆకాంక్షించే ప్రజల మనిషి ఎంపీ అన్నారు.మధ్యతరగతి విద్యార్థులను ప్రోత్సహిస్తూ తన వంతు సహాయంగా పేద విద్యార్థులను ఉన్నత స్థాయికి చేర్చాలనే ఒక దృఢమైన సంకల్పాన్ని తీసుకొని ముందుకు సాగుతున్న కొండా విశ్వేశ్వర్ రెడ్డికి హృదయపూర్వక జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు.ఈ కార్యక్రమంలో రాష్ట్ర కౌన్సిల్ మెంబర్ కాటన్ పల్లి ఆంజనేయులు,మండల మాజీ అధ్యక్షులు జెమినీ సూర్యకాంత్, సీనియర్ నాయకులు కృష్ణారెడ్డి, మొనాచారి,రామకృష్ణ,యువ మోర్చా అసెంబ్లీ కన్వీనర్ గడుసు మహిపాల్, గిరిజన మోర్చ మండల అధ్యక్షులు కాత్రావత్ మహేష్ నాయక్, ఓబిసి మోర్చ మండలం అధ్యక్షులు చలివేంద్ర మహేష్, మండల ఉపాధ్యక్షులు పెరుమళ్ళ వెంకటేష్,యువ నాయకులు వెన్న చెడు రాజు,మొగులయ్య, ధనుంజయ్,గాదె మల్లేష్,పోమల నరేష్,బాయికాడి వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు..

## మహాశివరాత్రి సందర్భంగా ఆదరణ సేవ ఫౌండేషన్ లో అన్నదానం.

ప్రజా గొంతుక న్యూస్ /మధిర ప్రతినిధి ఇరుగు పుల్లారావు



మధిర పట్టణం సుశీల డిగ్రీ కాలేజ్ రోడ్ లో ఆదరణ సేవ ఫౌండేషన్ లో వంగవీడు గ్రామ వాస్తవ్యులు కీర్తిశేషులు గుడిద గురవయ్య గుడిద నరసింహ పేర్లు మీద మహాశివరాత్రి సందర్భంగా వారి కుమారులు వృద్ధులకి మతిస్థిమితం లేని వారికి బియ్యం పండ్లు అందజేయడం జరిగింది ఈ సందర్భంగా ఆదరణ ఫౌండేషన్ వ్యవస్థాపకురాలు నిస్సి బియ్యం పండ్లు అందజేసిన కుటుంబ సభ్యులకు ప్రత్యేక ధన్యవాదాలు గురవయ్య నరసింహ పవిత్రాత్మకి శాంతి చేకూరాలని భగవంతుని ప్రార్థించారు ఈ కార్యక్రమంలో రమణ హనుమంతు పాల్గొన్నారు.

## హైదరాబాద్ మెట్రో ఫేజ్-2కు అనుమతి ఇవ్వండి...

ఆర్ఆర్ఆర్ దక్షిణ భాగాన్ని మంజూరు చేయండి. మూసీ పునరుజ్జీవన ప్రాజెక్ట్ కు నిధులు ఇవ్వండి...
రీజినల్ రింగ్ రైల్... డ్రైపోర్ట్లు మంజూరు చేయండి సెమీ కండక్టర్ మిషన్కు అనుమతించండి.
ప్రధానమంత్రి నరేంద్ర మోదీకి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి వినతి ప్రజా గొంతుక న్యూస్ ప్రతినిధి / హైదరాబాద్ :-



హైదరాబాద్ మహా నగరంలో మెట్రో రైలు సౌకర్యం అన్ని ప్రాంతాలకు అందుబాటులోకి ఉద్దేశించిన హైదరాబాద్ మెట్రో రైల్ ఫేజ్-2కు అనుమతించాలని ప్రధానమంత్రి నరేంద్ర మోదీకి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి విజ్ఞప్తి చేశారు.బుధవారం నాడు ఆయన ఐటీ, పరిశ్రమల మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబుతో కలిసి ఢిల్లీలో ప్రధాని నరేంద్ర మోదీని కలిశారు. గత ప్రభుత్వం పదేళ్లుగా హైదరాబాద్ నగరంలో మెట్రో విస్తరణపై దృష్టి సారించలేదని ప్రధానమంత్రి దృష్టికి సీఎం తీసుకెళ్లారు. హైదరాబాద్ నగరంలో ఫేజ్-2 కింద రూ.24,269 కోట్ల అంచనా వ్యయంతో 76.4 కి.మీ పొడవైన అయిదు కారిడార్లను ప్రతిపాదించామని ప్రధానమంత్రి నరేంద్ర మోదీకి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి వివరించారు. ఈ ప్రాజెక్టుకు వెంటనే అనుమతించాలని అభ్యర్థించారు. ప్రధానమంత్రి నరేంద్ర మోదీతో ఆయన అధికారిక నివాసంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి బుధవారం ఉదయం సమావేశమయ్యారు. ఈ సందర్భంగా రాష్ట్రానికి సంబంధించిన పలు అంశాలను ముఖ్యమంత్రి ప్రధానమంత్రి దృష్టికి తీసుకెళ్లారు. రీజినల్ రింగు రోడ్డు (ఆర్ఆర్ఆర్) ఉత్తర భాగంలో ఇప్పటికే 90శాతం భూ సేకరణ పూర్తయినందున ఆర్ఆర్ఆర్ దక్షిణ భాగాన్ని వెంటనే మంజూరు చేయాలని ప్రధానమంత్రి నరేంద్ర మోదీని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కోరారు. ఉత్తర భాగంతో పాటే దక్షిణ భాగం పూర్తయితే ఆర్ఆర్ఆర్ను పూర్తిగా సద్వినియోగం చేసుకోగలమన్నారు. దక్షిణ భాగం భూ సేకరణకు అయ్యే వ్యయంలో 50 శాతం భరించేందుకు తాము సిద్ధంగా ఉన్నామని ముఖ్యమంత్రి ప్రధానమంత్రికి తెలియజేశారు. ఆర్ఆర్ఆర్కు సమాంతరంగా రీజినల్ రింగ్ రైలు ప్రాజెక్టు ప్రతిపాదన ఉందని పీఎం మోదీకి సీఎం రేవంత్ రెడ్డి వివరించారు. ఈ రీజినల్ రింగ్ రైలు పూర్తయితే తెలంగాణతో పాటు ఇతర రాష్ట్రాల్లోని రైలు మార్గాలతో అనుసంధానత (కనెక్టివిటీ) సులభమవుతుందని ప్రధానమంత్రి మోదీకి సీఎం రేవంత్ రెడ్డి తెలియజేశారు. రీజినల్ రింగ్ రైలుకు అనుమతి ఇవ్వాలని పీఎంను సీఎం కోరారు. సముద్ర మార్గం లేని తెలంగాణకు వస్తువుల ఎగుమతులు, దిగుమతులు సులువుగా చేసేందుకు రీజినల్ రింగు రోడ్డు సమీపంలో డ్రైపోర్ట్ అవసరమని, ఆ డ్రైపోర్ట్ నుంచి ఏపీలోని సముద్ర పోర్ట్ లను కలిపేందుకు గ్రీన్ ఫీల్డ్ రోడ్డుతో పాటు రోడ్డును ఆనుకొని రైలు మార్గం మంజూరు చేయాలని ప్రధానమంత్రి మోదీని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కోరారు. తెలంగాణ సంస్కృతి, ఆధ్యాత్మికత మూసీ నదితో ముడిపడి ఉందని... రాజధాని హైదరాబాద్ నగరం మధ్యగా మూసీ ప్రవహిస్తోందని.. అంత ప్రాధాన్యం ఉన్న మూసీ పునరుజ్జీవనానికి సహకరించాలని ప్రధానమంత్రి నరేంద్ర మోదీకి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి విజ్ఞప్తి చేశారు. ఈసా, మూసా నదుల సంగమంలో ఉన్న బాపూ ఘాట్ అభివృద్ధి, మూసీ ప్రక్షాళనకు 27 ఎస్టీపీల నిర్మాణం, మూసీ రిటైనింగ్ వాల్స్, కరకట్టల నిర్మాణం, మూసీ గోదావరి నదుల అనసంధానంతో కలిపి మొత్తంగా ప్రాజెక్టుకు రూ.20 వేల కోట్లు ఆర్థిక సహాయం అందజేయాలని ప్రధానమంత్రిని ముఖ్యమంత్రి కోరారు. గాంధీ సరోవర్ ప్రాజెక్ట్ కు 222.7 ఎకరాల రక్షణ భూముల బదిలీకి సహకరించాలని పీఎంకు ముఖ్యమంత్రి విజ్ఞప్తి చేశారు.రాష్ట్ర విభజన తర్వాత తెలంగాణకు 61 ఐపీఎస్ కేడర్ పోస్టులు వచ్చాయని, 2015లో రివ్యూ తర్వాత మరో 15 పోస్టులు అదనంగా వచ్చాయని ప్రధానమంత్రి నరేంద్ర మోదీకి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తెలిపారు. సైబర్ నేరాలు, డ్రగ్స్ కేసులు పెరగడం, రాష్ట్రంలో పెరిగిన పట్టణాలు, ఇతర అవసరాల దృష్ట్యా తెలంగాణకు అదనంగా 29 ఐపీఎస్ పోస్టులు మంజూరు చేయాలని పీఎం మోదీని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కోరారు.సెమీ కండక్టర్ల పరిశ్రమ ఏర్పాటుకు అనువైన పరిస్థితులు తెలంగాణలో ఉన్నందున ఇండియా సెమీ కండక్టర్ మిషన్ ప్రాజెక్టును రాష్ట్రంలో ఏర్పాటు చేసేందుకు అనమతించాలని ప్రధానమంత్రి నరేంద్ర మోదీని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కోరారు. ముఖ్యమంత్రి వెంట రాష్ట్ర ఐటీ శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు ఉన్నారు.





## ఎమ్మెల్యే మెగా రెడ్డి పెబ్బేరు కు30 పడకల హాస్పిటల్ మంజూరు

ప్రజా గొంతుక పెబ్బేరు : పెబ్బేరు పట్టణంలో నేషనల్ హైవే144కు సమీపంలో ఉన్నందున తరుచు ఆక్సిడెంట్లు జరుగుతున్న నేపథ్యంలో వారికి ప్రాణాపాయ పరిస్థితి లో ఉన్నప్పుడు వారికి వైద్యం కొరకు దగ్గర్లోనే వైద్య చికిత్స చేయాలని వనపర్తి జిల్లా బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు అక్కి శ్రీనివాస్ గౌడ్ పట్టుబట్టి ఎమ్మెల్యే దృష్టికి తీసుకొని వెళ్లగా ఎమ్మెల్యే ఈ విష మన ముఖ్యమంత్రి అయిన గౌరవ శ్రీ రేవంత్ రెడ్డి వారి దృష్టికి వైద్య ఆరోగ్య శాఖ మంత్రి శ్రీ దామోదర్ రాజనర్సింహ వారి దృష్టికి తీసుకువెళ్లి 30 పడకల ఆసుపత్రిని మంజూరు చేయించారు. అందుకుగాను మేఘా రెడ్డిని కలిసి ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేసిన పెబ్బేరు మండల కాంగ్రెస్ నాయకులు.



## ప్రజలందరికీ శివరాత్రిశుభాకాంక్షలు

బిఆర్ఎస్ పార్టీ జిడబ్ల్యూఎంసి 41వ డివిజన్ ఇంచార్జ్ తుమ్మరపల్లి రమేష్
ప్రజా గొంతుక న్యూస్/వరంగల్ జిల్లా/ప్రతినిధి(నవీన్):

శివతత్వం సర్వ మానవకోటికి సదా అనుసరణీయం ప్రజలందరూ భక్తిశ్రద్ధలతో శివరాత్రి పండుగను జరుపుకోవాలి.ఈ పర్వదినాన భక్తులు చేపట్టే ఉపవాస దీక్షలు, రాత్రి జాగరణ వంటి ఆధ్యాత్మిక కార్యక్రమాలు ప్రతి ఒక్కరిలో ఆత్మశుద్ధిని,పరివర్తనను కలిగిస్తాయి.భక్తిశ్రద్ధలతో శివరాత్రి పర్వదినాన్ని జరుపుకుంటున్న భక్తులందరికి ఈశ్వర కటాక్షం కలగాలని మనసారా కోరుకుంటున్నా.



## ఘనంగా పుట్టినరోజు వేడుకలు

ప్రజా గొంతుక న్యూస్/వరంగల్ జిల్లా/ప్రతినిధి:

వరంగల్ జిల్లా హరిత హెూటల్ ఐస్ క్రీమ్ కేక్ క్రీమ్ స్టోన్ హౌస్ లో యూత్ నాయకుడు వేల్పుగొండ అఖిల్ పుట్టినరోజు వేడుకలు ఘనంగా జరిగాయి.తెలంగాణ యూత్ ఐకాన్ రేణుకుంట్ల ప్రమోద్ కుమార్ కేక్ కటింగ్ చేయించి పుట్టినరోజు శుభాకాంక్షలు తెలియజేశారు.అనంతరం బాణసంచలు,టపాసులు కాల్చి సంబరాలు జరుపుకున్నారు.ఈ కార్యక్రమంలో గాదె నవీన్,వేల్పుగొండ అనుప్(చింటూ) బలభద్ర రక్షిత్ తదితరులు పాల్గొన్నారు.

## మహాశివరాత్రి శుభాకాంక్షలు తెలంగాణ గిరిజన మోర్చకన్వీనర్ బానోత్ జ్యోతి నాయక్

(ప్రజా గొంతుక న్యూస్) ప్రతినిధి: షేక్ షాకీర్: హైదరాబాద్ :ఫిబ్రవరి:26




తనువులోని మలినాలను తొలగించి ఆరోగ్యాన్ని ప్రసాదించేది ఉపవాసంబిమనసులోని రాజస, తామస గుణాలను రూపుమాపి సాత్వికం కలిగించేది జాగరణంబిఆత్మను పరమాత్మలో మిళితమయ్యేలా చేసి అజ్ఞానాన్ని తొలగించి జ్ఞానబోధ చేసేది ధ్యానం.బిఈ మూడు ధర్మాలను విధిగా పాటించిసుఖశాంతులతో వర్ధిల్లమని చెప్పే పర్వదినమే మహాశివరాత్రిమీకు మీ కుటుంబ సభ్యులకు మహాశివరాత్రి శుభాకాంక్షలు

# దైవచింతనతో మానసిక ప్రశాంతత

పరమ శివుని ఆసిస్సులు ప్రజలందరిపైన ఉండాలి.పరిగి ఎమ్మెల్యే రాంమ్మోహన్ రెడ్డి.
కుల్కచర్ల, ప్రజా గొంతుక (ఘంటసాల పెంటయ్య):



వికారాబాద్ జిల్లా కులకచర్ల మండల కేంద్రంలోని పాంబండ పుణ్యక్షేత్రం శ్రీ శ్రీ రామలింగేశ్వర స్వామి దేవాలయంలో పరిగి ఎమ్మెల్యే రాంమ్మోహన్ రెడ్డి దంపతులు మహాశివరాత్రి పర్వదినాన్ని పురస్కరించుకొని అభిషేకం పూజా కార్యక్రమాలు నిర్వహించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అత్యంత పవిత్రమైన హిందూ పండుగలో మహాశివరాత్రి ఒకటని అన్నారు.మహాశివరాత్రి అంటే శివునికి అత్యంత ఇష్టమైన రోజు అని, ప్రేమ శక్తి మరియు ఏకత్వం యొక్క స్వరూపంగా శివ మరియు శక్తి కలయిక యొక్క రాత్రిగా భావించడం వలన మహాశివరాత్రిగా పరిగణించబడిందని తెలిపారు.ఏకశిల పర్వతంగా పిలువబడిన పాంబండ పుణ్యక్షేత్రం ఉపవాస దీక్షలు ధరించిన భక్తులతొ కిటకిటలాడుతూ హర హర మహాదేవ..శంభో శంకర అనే శివనామ స్మరణతో మారుమోగిందని కొనియాడారు. స్వామివారి దర్శనం కొరకు వచ్చే భక్తులకు ఎలాంటి లోటుపాట్లు లేకుండా అన్ని సౌకర్యాలు కల్పించాలని దేవాలయ కార్యనిర్వాహణ అధికారి బాల నర్సయ్య, దేవాలయ చైర్మన్ కోట్ల మహిపాల్ రెడ్డి లకు సూచించారు.ఈ కార్యక్రమంలో డిసిసి ఉపాధ్యక్షులు భీంరెడ్డి,సొసైటీ చైర్మన్ మొగులయ్య,బ్లాక్ బి అధ్యక్షులు కర్రె భరత్ కుమార్,మార్కెట్ చైర్మన్,మండల అధ్యక్షులు బివిఎస్.ఆంజనేయులు,మాజీ ఎంపిటిసి ఆనందం,ప్రధాన కార్యదర్శి గోపాల్ నాయక్,సర్వశిక్ష అభియాన్ జిల్లా అధ్యక్షులు గాంగ్య నాయక్,మాజీ సర్పంచ్ దగ్గుల కృష్ణయ్య,సుభాష్ రెడ్డి, బాల్ రెడ్డి,వర్కింగ్ ప్రసిడెంట్ గోవర్ధన్ రెడ్డి,మాజీ వార్డ్ నెంబర్ మోత్కూర్ వెంకటేష్, మొగులయ్య,యూత్ విభాగం నాయకులు కొడుదుటి భాను, మురళి, రమేష్, వెంకట్, దేవాలయ కార్యవర్గం, అర్చకులు తదితరులు ఉన్నారు.

## ప్రజలందరికీశివరాత్రి శుభాకాంక్షలు

తెలంగాణ యూత్ ఐకాన్ రేణుకుంట్ల ప్రమోద్ కుమార్
ప్రజా గొంతుక న్యూస్/వరంగల్ జిల్లా/ప్రతినిధి(నవీన్)



శివతత్వం సర్వ మానవకోటికి సదా అనుసరణీయం ప్రజలందరూ భక్తిశ్రద్ధలతో శివరాత్రి పండుగను జరుపుకోవాలి.ఈ పర్వదినాన భక్తులు చేపట్టే ఉపవాస దీక్షలు,రాత్రి జాగరణ వంటి ఆధ్యాత్మిక కార్యక్రమాలు ప్రతి ఒక్కరిలో ఆత్మశుద్ధిని,పరివర్తనను కలిగిస్తాయి.భక్తిశ్రద్ధలతో శివరాత్రి పర్వదినాన్ని జరుపుకుంటున్న భక్తులందరికి ఈశ్వర కటాక్షం కలగాలని మనసారా కోరుకుంటున్నా.

## అభివృద్ధి కోసం యువ నాయకుడికి ఒక్క అవకాశం ఇవ్వండి.

శివంపేట. ప్రజా గొంతుక న్యూస్,ఫిబ్రవరి 26 :



మెదక్ జిల్లా. శివంపేట మండలం,పిల్లుట్ల గ్రామంలోని స్కూల్లో ఉన్నటువంటి బోరు మోటర్ బోర్ గుంతలోనే పడిపోవడం జరిగింది. దీంతో గ్రామంలో నీటి సమస్య వస్తుందని గ్రామ యువ నాయకులు బుర్ర మురళి గౌడ్ తన సొంత డబ్బులు ఖర్చు చేసి మోటర్ ను బయటకు తీయించి యధావిధిగా మోటర్ ను బిగించారు.ఇప్పుడు నీటి సమస్య లేకుండా చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ గ్రామ అధ్యక్షులు రాఘవ రెడ్డి సీనియర్ నాయకులు బేస్తా కిష్టయ్య , కమటాల భాస్కర్ , పెద్దపల్లి సతీష్ , గొల్ల స్వామి , బాసంపల్లి నర్సింలు , గాండ్ల ఆంజనేయులు , గుర్రాల బాలేష్ , బుర్ర లింగం , బుర్ర వినయ్ , సంద్ర విష్ణు , బండారి శ్రీకాంత్, భవీన్ రెడ్డి గ్రామ పెద్దలు పాల్గొనడం జరిగింది.

## లింగోజిగూడలో ఆర్థిక సాయం చేసిన పబ్బ మహేష్ గుప్త.

శివంపేట.ప్రజా గొంతుక న్యూస్, ఫిబ్రవరి 26:




మెదక్ జిల్లా.శివంపేట మండలం,లింగోజిగూడ గ్రామానికి చెందిన ఎర్రోళ్ల ప్రభాకర్ సోనీ దంపతులకు కొన్ని రోజులుగా ఆర్థిక పరిస్థితుల తోటి ఇబ్బందులు పడుతున్న సందర్భంగా మహేష్ అన్న జన్మదిన సందర్భంగా 5000 వేల రూపాయలు ఆర్థిక సాయం అందజేశారు. మెదక్ జిల్లా ఆర్థిక ప్రణాళిక సంఘం సభ్యులు పబ్బ మహేష్ గుప్తా. ఈ కార్యక్రమంలో పాల్గొన్న శివంపేట మండల నాయకుడు చింత స్వామి, లింగోజిగూడ ప్రజా నాయకుడు యాదగిరి మరియు లింగోజిగూడ యువకులు పాల్గొన్నారు.

## అయోధ్య రామయ్య ను దర్శించుకున్న బీసీ నాయకులు బండారి గంగాధర్.

శివంపేట.ప్రజా గొంతుక న్యూస్,ఫిబ్రవరి 26 :



మెదక్ జిల్లా బీసీ రాష్ట్ర నాయకులు ప్రముఖ సంఘ సేవకులు సేవా రత్న అవార్డు గ్రహీత బండారి గంగాధర్ గారు మహాశివరాత్రి పర్వదినం రోజున ఉత్తరప్రదేశ్ లో కొలువుదీరు నటువంటి అయోధ్య బాల రామయ్య ను దర్శించుకుని ప్రత్యేక భక్తిశ్రద్ధలతో మహాశివరాత్రి సందర్భంగా ఉపవాసాలతో మరియు నియమ నిష్టలతో బి జి ఆర్ యువసేన సభ్యులందరూ అయోధ్య బాలరామయ్యను దర్శించుకోవడం ఎంతో ఆనందనియకరం అలాగే ఇలాంటి పుణ్యక్షేత్రాలు వీక్షించడం అనేది ఎన్నో జన్మల పుణ్యఫలంగా భావించి అందరూ ఆయురారోగ్యాలతో ఉండాలంటూ మన గ్రామంలో కూడా ఉన్నటువంటి ఆడపడుచులు అన్నదమ్ములు ఉపవాసాలు ఆ పరమశివునికి భక్తిశ్రద్ధలతో ఉన్నటువంటి భక్తులకు అందరికీ ఆ పరమశివుని ఆశీస్సులు ఉండాలని ఇక్కడ ఆ అయోధ్య రామయ్య ను దర్శించుకొని మొక్కుకోవడం జరిగింది.

## మార్చ్ 1 న మాదిగ అమరుల సంస్మరణ దినోత్సవాన్ని గ్రామ గ్రామాన ఘనంగా నిర్వహించాలి...

-ఎమ్మార్పీఎస్ జిల్లా అధ్యక్షులు కూరపాటి సునీల్ మాదిగ
ప్రజా గొంతుక న్యూస్ /మధిర ప్రతినిధి ఇరుగు పుల్లారావు



బోనకల్ మండల%శీ% మోటమర్రి గ్రామంలో ఎమ్మార్పీఎస్ ముఖ్య నాయకుల సమావేశం ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ఎమ్మార్పీఎస్ ఖమ్మం జిల్లా అధ్యక్షులు కూరపాటి సునీల్ కుమార్ మాదిగ విచ్చేశారు. కూరపాటి సునీల్ మాదిగ విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ వచ్చేనెల 1వ తేదీన మాదిగ అమరవీరుల సంస్మరణ దినోత్సవం ఘనంగా గ్రామ గ్రామాన నిర్వహించాలని 30 సంవత్సరాల ఎమ్మార్పీస్ ఉద్యమంలో మాదిగ అమరుల త్యాగాలను కీర్తిస్తూ స్మరిస్తూ ఎమ్మార్పీఎస్ ఉద్యమంలో అమరుల పాత్ర కీలకమని మాదిగ అమరుల త్యాగాలు మరువలేవని ఎటువంటి లోపాలు లేని ఎస్సీ వర్గీకరణ సాధించి అమరులకు అంకితం ఇస్తామని అమరుల ఎస్సీ వర్గీకరణ ధ్యేయంగా మాన్యశ్రీ మందా కృష్ణ మాదిగ సారథ్యంలో అంతిమ దిశకు విజయతీరాలకు చేరిందని మన బిడ్డల భవిష్యత్తుకై మన హక్కుల సాధనకై అసలు బాసిన మరులను స్మరిస్తూ ఖమ్మం జిల్లా లో గ్రామ గ్రామాన మాదిగ అమర వీరుల దినోత్సవం ఘనంగా నిర్వహించి అభ్యున్నతికి కృషిచేసి అమరులైన వీరులకు నివాళులర్పించాలన్నారు. ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ రాష్ట్ర కార్యదర్శి చిలక నాగరాజు మాదిగ, ఎంఎస్పి జిల్లా ప్రధాన కార్యదర్శి కోట హనుమంతరావు మాదిగ,ఎంఎస్పి జిల్లా కార్యదర్శి తాటికొండ వెంకటరత్నం మాదిగ ఎంఎస్పి బోనకల్ మండల అధ్యక్షులు తోటపల్లి సైదులు మాదిగ ఎమ్మార్పీఎస్ బోనకల్ మండల అధికార ప్రతినిధి మాగి ముఖేష్ మాదిగ ఎమ్మార్పీఎస్ జిల్లా నాయకులు కొండూరు రాజేష్ మాదిగ ఎంఎస్పి మండల అధ్యక్షులు గట్టి గుండె కిషోర్ మాదిగ ఎమ్మార్పీఎస్ ప్రధాన కార్యదర్శి తాలూరి ప్రకాశం మాదిగ, ఎమ్మార్పీఎస్ మండల నాయకులు తోటపల్లి ప్రవీణ్ కుమార్ మాదిగ, తదితరులు పాల్గొన్నారు

## ఏడుపాయల వనదుర్గ మాతను దర్శించుకున్న దామోదర్ రాజనర్సింహ.

శివంపేట.ప్రజా గొంతుక న్యూస్, ఫిబ్రవరి 26 :



మహాశివరాత్రి పర్వదినాన్ని పురస్కరించుకుని రాష్ట్ర వైద్య ఆరోగ్య శాఖ మంత్రి శ్రీ దామోదర్ రాజనర్సింహ , పిసిసి ప్రధాన కార్యదర్శి, నర్సాపూర్ నియోజకవర్గ ఇన్చార్జి ఆవుల రాజిరెడ్డి జిల్లా అధ్యక్షులు ఆంజనేయులు గౌడ్ గారు, జిల్లా గ్రంధాలయ సంస్థ చైర్ పర్సన్ సుహాసిని రెడ్డి గారు శివంపేట మండల పాక్స్ చైర్మన్ చింతల వెంకటరామిరెడ్డి ఏడుపాయల వనదుర్గమ్మ అమ్మవారిని దర్శించుకొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ప్రభుత్వం తరఫున పట్టు వస్త్రాలు సమర్పించి అమ్మవారి ఆశీర్వాదం పొందారు.ఈ కార్యక్రమంలో నర్సాపూర్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ముఖ్య నాయకులు, ప్రజాప్రతినిధులు, దేవాదాయ శాఖ అధికారులు, ఆలయ కమిటీ సభ్యులు, భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## నేడు వలిగొండలో దళిత హక్కుల పోరాట సమితి సమావేశం.

భువనగిరి ఫిబ్రవరి 26 ప్రజా గొంతుక ప్రతినిధి




యాదాద్రి భువనగిరి జిల్లా.వలిగొండ మండల కేంద్రంలో గురువారం సాయి గణేష్ ఫంక్షన్ హాల్ లో దళిత హక్కుల పోరాట సమితి జనరల్ బాడీ సమావేశానికి దళిత హక్కుల పోరాట సమితి రాష్ట్ర అధ్యక్షులు.. మారుపాక అనిల్ హాజరవుతున్నందున.పెద్ద ఎత్తున హాజరుకావాలని దళిత హక్కుల పోరాట సమితి యాదాద్రి భువనగిరి జిల్లాకార్యదర్శి. సలిగంజి వీరస్వామి ఒక ప్రకటనలో తెలిపారు కేంద్రంలో బిజెపి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన నాటినుండి ప్రతిరోజు దళితులపై దాడులు జరుగుతూనే ఉన్నాయని బిజెపి పార్టీకి రాజ్యాంగం మీద ప్రజాస్వామ్యం మీద నమ్మకం లేదని వారు మనువాదాన్ని ముందుకు తీసుకువస్తూ రాజ్యాంగాన్ని మార్చడానికి కుట్రలు చేస్తున్నారని అలాంటి ఎత్తుగడలను ప్రజాస్వామికవాదులు మేధావులు విద్యార్థులు ఎండగట్టాలని ఆయన పిలుపునిచ్చారు.

## ఉమామహేశ్వర దేవాలయంలో శివరాత్రి ప్రత్యేక పూజలు.

శివంపేట. ప్రజా గొంతుక న్యూస్,ఫిబ్రవరి 26:



మెదక్ జిల్లా.శివంపేట మండల కేంద్రంలోని శ్రీ ఉమామహేశ్వర దేవాలయంలో ప్రతి సంవత్సరం నిర్వహించే శివరాత్రి బ్రహ్మోత్సవాల్లో భాగంగా బుధవారం శ్రీ ఉమామహేశ్వర స్వామి వారికి ఉదయం రుద్రాభిషేకము అష్టోత్తర శతనామార్చన ఆంజనేయ స్వామి వారికి చందన మహా పూజ పార్వతి అమ్మవారికి కుంకుమార్చన మొదలవు కార్యక్రమాలు జరిగాయి.ఈ కార్యక్రమంలో గ్రామ రాజ పురోహితులు శాస్త్రుల వామన శర్మ నటరాజ శర్మ రాధాకృష్ణ శర్మ సుబ్రహ్మణ్య శర్మ తదితరుల ఆధ్వర్యంలో ఈ కార్యక్రమాలు నిర్వహించబడినాయి.ఈ కార్యక్రమంలో దేవాలయ నిర్మాణ కర్తలు పబ్బా రమేష్ గుప్తా దంపతులు మరియు తాజా మాజీ జెడ్పిటిసి పబ్బ మహేష్ గుప్తా దంపతులు అధిక సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.సాయంత్రం ప్రదోష సమయంలో ప్రముఖులైన వేద పండితులచే మహన్యాస పూర్వక శత రుద్రాభిషేకము లింగోద్భవ కాల మహా పూజ మంత్రపుష్పము మహా హారతి తీర్థ ప్రసాద వినియోగం జరిగినది.

## పాంబండ క్షేత్రంలో విశిష్టమైన భద్రత

కుల్కచర్ల,ప్రజా గొంతుక (ఘంటసాల వెంకయ్య):



వికారాబాద్ జిల్లా కులకచర్ల మండల పరిధిలోని పాంబండ పుణ్యక్షేత్రంలో స్థానిక ఎస్సై.అన్వేష్ రెడ్డి ఆదేశాల అనుసారంగా జమిందార్ ఖాజా ఆధ్వర్యంలో పోలీస్ సిబ్బంది పటిష్టమైన భద్రత ఏర్పాటు చేశారు.ఈ సందర్భంగా జమిందార్ ఖాజా మాట్లాడుతూ శివరాత్రి పర్వదినాన్ని పురస్కరించుకొని భక్తులకు ప్రయాణంలో ఎలాంటి ఇబ్బందులు జరగకుండా మా సిబ్బంది తగు జాగ్రత్తలతో పనిచేయడం జరిగిందని అన్నారు.ఈ పుణ్యక్షేత్రానికి భక్తులు అనేక గ్రామాల నుంచి ఉపవాస దీక్షలతో తండోపతండాలుగా తరలివస్తున్నారు.కాబట్టి వారి యొక్క అమూల్యమైన వస్తువులు దొంగల బారిన పడకుండా తగు జాగ్రత్తలతో మా పోలీస్ సిబ్బంది పనిచేయడం జరుగుతుందని వివరించారు.ఈ కార్యక్రమంలో మొగులయ్య,శేఖర్,అంజిలయ్య,సత్తయ్య, తదితర పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

# భూ నిర్వాసితుల అభ్యున్నతే ప్రభుత్వ లక్ష్యం - ఎమ్మెల్యే శ్రీ నేనావత్ బాలు నాయక్

ప్రజా గొంతుక న్యూస్ ఫిబ్రవరి 26,కొండమల్లేపల్లి.



చందంపేట మండల పరిధిలోని తెల్దేవరపల్లి గ్రామానికి చెందిన నక్కల గండి ప్రాజెక్టు కింద నష్టపోయిన భూ నిర్వాసితుల సమస్య పరిష్కారము కోసం నేడు తన నివాసంలో వారి సమస్యలు విని సంబందించిన అధికారులను ఆదేశించిన దేవరకొండ ఎమ్మెల్యే శ్రీ నేనావత్ బాలు నాయక్ గారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే గారు మాట్లాడుతూ. భూ నిర్వాసితుల అభ్యున్నతే ప్రభుత్వ లక్ష్యమని ఎమ్మెల్యే గారు పేర్కొన్నారు.త్వరలో ముఖ్యమంత్రి గారి దృష్టిలో తీసుకోపోయే వారి సమస్యలు పరిష్కారం చేసే విధంగా చర్యలు తీసుకుంటానని అన్నారు. ప్యాకేజ్ ద్వారా భూ నిర్వాసితులకు ఆర్థిక సహాయం అందించడమే కాకుండా వారి జీవనోన్నతికి అవసరమైన సహాయ సహకారం అందించడమే ప్రభుత్వ లక్ష్యమని పేర్కొన్నారు. నక్కల గండి ప్రాజెక్టు వంటి అభివృద్ధి కార్యక్రమాలు రాష్ట్రానికి ప్రగతి దిశగా ముందడుగు వేయిస్తాయని,ఈ ప్రాజెక్టుల ద్వారా ప్రభావితమైన ప్రజల హక్కులు, జీవన ఉపాధితో పాటు నష్టపోకుండా చూసుకోవడం ప్రభుత్వ బాధ్యత అని గుర్తుచేశారు.భూమి కోల్పోయిన వారికి ఆర్థిక సహాయం అందించడం కొత్త జీవనశైలిని ఏర్పరచుకునే అవకాశం కల్పించడం, సమగ్ర పునరావాస పథకాలు అందించడం జరుగుతుందన్నారు.భూ నిర్వాసితుల అభ్యున్నతే ప్రభుత్వ అసలు లక్ష్యమని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో మాజీ జడ్పీటీసీ బుజ్జి లచ్చిరామ్ నాయక్, మాజీ ఎంపీపీ బిక్కు నాయక్,శుక్కో నాయక్,యూత్ కాంగ్రెస్ నియోజక వర్గ అధ్యక్షులు కిన్నెర హరికృష్ణ, మాజీ ఎంపీటీసీ మహా లక్ష్మయ్య,సీనియర్ నాయకులు భరత్ కుమార్,గ్రామ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# మడుపల్లి హైస్కూల్లో ఘనంగా పాఠశాల వార్షికోత్సవం

ప్రజా గొంతుక న్యూస్ /మధిర ప్రతినిధి ఇరుగు పుల్లారావు



మధిర మండలం మడుపల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల లో చెరుకూరి వెంకటేశ్వరరావు సౌజన్యంతో నూతనంగా నిర్మించిన చెరుకూరి నరసయ్య సుబ్బమ్మ స్మారక కళావేదిక ప్రారంభోత్సవంతో పాటు ఘనంగా నిర్వహించిన పాఠశాల వార్షికోత్సవం.ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైన మధిర సర్కిల్ ఇన్స్పెక్టర్ డి మధు ప్రత్యేక అతిథులుగా మండల విద్యాశాఖ అధికారి వై ప్రభాకర్,భరత్ విద్యా సంస్థల అధినేత శీలం వెంకట రెడ్డి, మధిర హరిజనవాడ హైస్కూల్ ప్రధానోపాధ్యాయిని శ్రీమతి ఎన్ విజయశ్రీ మాటూర్ హై స్కూల్ ప్రధానోపాధ్యాయులు శ్రీహరి,పి టీ ఏ సభ్యులు శ్రీ తోటమాల ఇథ్రైమ్ హాజరయ్యారు.మధిర సర్కిల్ ఇన్స్పెక్టర్ మధుమాట్లాడుతూ కేవలం సంపన్నులుగా ఉండటమే కాకుండా సమాజ శ్రేయస్సు కోసం తమ వంతు కర్తవ్యం గా ఆర్థికంగా, హార్దికంగా సహకరించినప్పుడే మరింత సంపన్నుల అవుతారని, అదే కోవలో శ్రీ చెరుకూరు వెంకటేశ్వరరావు మడుపల్లి హైస్కూల్ కు,గ్రామానికి చేస్తున్న సేవలను కొనియాడారు. సభా కార్యక్రమానంతరం జరిగిన సాంస్కృతిక కార్యక్రమాలతో విద్యార్థిని,విద్యార్థులు అద్భుతమైన నృత్య ప్రదర్శనలతో వారి వారి తల్లిదండ్రులతో పాటు గ్రామస్తుల ప్రశంసలను అందుకున్నారు. వివిధ క్రీడాంశాలలో నిర్వహించిన పోటీలలో విజేతలుగా నిలిచిన వారికి బహుమతి ప్రధానం కూడా నిర్వహించడం జరిగింది. ప్రభుత్వ పాఠశాలలో ఇలాంటి వేడుకలను నిర్వహించడం చాలా అభినందనీయమని, కార్పొరేట్ స్థాయి పాఠశాలలకు ఏమాత్రం తీసిపోకుండా ఉపాధ్యాయులంతా సమిష్టి కృషితో అత్యుత్తమ ఫలితాలు అందిస్తూ వృత్తికి వన్నె తెస్తున్నారని మండల విద్యాశాఖ అధికారి ప్రభాకర్ పేర్కొంటూ, మడుపల్లి పాఠశాలను స్ఫూర్తిగా తీసుకొని అనేక వినూత్న కార్యక్రమాలతో మండలంలో మిగతా పాఠశాలలు క్రొత్తవరవడిని సృష్టించాలని పిలుపునిచ్చారు. ఇదే సందర్భంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు శ్రీ తోట నరసింహారావు ఈ సంవత్సరం కూడా పదవ తరగతి పరీక్షా ఫలితాలలో మండలంలో మడుపల్లి పాఠశాలను అగ్రగామిగా నిలబెట్టే దిశలో విద్యార్థిని విద్యార్థులు కృషి చేయాలని ఆకాంక్షించారు.

# మంచిర్యాల ప్రజలకు నేటి నుంచి మహాప్రస్థానం అందుబాటులో కి

## ఘనంగా ప్రారంభోత్సవం చేసిన ఎమ్మెల్యే ప్రేమ్ సాగర్ రావు కొక్కిరాల సురేఖ



ప్రజా గొంతుక న్యూస్ మంచిర్యాల పట్టణంలో బుధవారం మహాశివరాత్రి పురస్కరించుకొని పట్టణ ప్రజలు ఎన్నో ఏళ్లుగా స్మశాన వాటిక లేక వారి బాధ గుర్తించి ఎమ్మెల్యే ప్రేమ్ సాగర్ రావు తెలంగాణలోనే అతి పెద్ద స్మశాన వాటిక 12 ఎకరాలలో ఈరోజు డిసిసి అధ్యక్షురాలు కొక్కిరాల సురేఖ తో కలిసి వేద పండితులతో మంగళ వాయిద్యాలతో ఘనంగా ప్రారంభించినారు అనంతరం వారు మాట్లాడుతూ ఇక్కడ ప్రజల బాధలను ఇల్లు లేని వారి ఇబ్బందులను ఎన్నో ఏళ్లుగా చూస్తున్నామని వారు ఇకనుండి అధర్యపడవద్దని ఎవరైనా కుటుంబ సభ్యులు చనిపోయినచో దాన సంస్కారాలు నిర్వహించి 11 రోజుల వరకు అన్ని కార్యక్రమాలు నిర్వహించుకునే విధంగా నిర్మించామని పేర్కొన్నారు ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు మాజీ ప్రజా ప్రతినిధులు కార్యకర్తలు పాల్గొన్నారు

# ఎమ్మెల్యే రామ్మోహన్ రెడ్డి ఆధ్వర్యంలో సీసీ రోడ్డు ప్రారంభ

## ఉదన్ రావు పల్లి గ్రామస్తుల సమక్షంలో సిసి రోడ్డు ప్రారంభించిన విజయ్ కుమార్ రెడ్డి. శివ కుమార్ రెడ్డి.యాదయ్య గౌడ్



ప్రజా గొంతుక న్యూస్ దోమ ప్రతినిధి కృష్ణ యాదవ్ దోమ మండల పరిధిలోని దోమ అనుబంధ గ్రామం ఉదన్ రావు పల్లి లో హనుమాన్ టెంపుల్ నుండి ఎస్సీ కాలనీ పూర్తి చేసుకుని సమ్మక్క కుచ్చే వరకు.. పూర్తి చేయాలని కాంగ్రెస్ పార్టీ నాయకులు విజయ్ కుమార్ రెడ్డి. శివకుమార్ రెడ్డి.యాదయ్య గౌడ్ తెలియజేశారు. గతంలో బిఆర్ఎస్ ప్రభుత్వం చేయలేని పనులు కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చిన తర్వాత ఎమ్మెల్యే సహకారంతో మొట్టమొదటిసారిగా ఉధన్ రావు పల్లి కి వచ్చి పట్నం సునీత మహేందర్ రెడ్డి. ఎమ్మెల్యే రామ్మోహన్ రెడ్డి. ఇనాగ్రేషన్ చేసి వెనుకబడిన ఉదన్ రావుపల్లిని అన్ని విధాలుగా ముందుకు తీసుకెళ్తామని మాట ప్రకారం. రెండు దఫాలుగా సి సి రోడ్డు శాంక్షన్ చేయించి గ్రామంలో ఉన్న కాంగ్రెస్ కార్యకర్తలతో పనులు చేయించడం జరుగుతుంది. ఉదన్ వుపల్లి వాసులు ఈ కార్యక్రమంలో గొల్ల రమేష్. గొల్ల శేఖర్. పి అంజయ్య. పి రమేష్. జి రాఘవేందర్. జి చెన్నయ్య. ఎస్ అంజయ్య. ఎన్ నరేష్.దోమ పెద్దలు యువకులు సి సి రోడ్డు కార్యక్రమం విజయవంతం చేశారు..



## వలిగొండ ఫిబ్రవరి 26 ప్రజా గొంతుక ప్రతినిధి

బుధవారం.వలిగొండ మండల పరిధిలోని సంగెము గ్రామంలో శివరాత్రి సందర్భంగా.భీమ లింగేశ్వర స్వామిని దర్శించుకొని అభిషేకం చేసిన ఎమ్మెల్యే అనిల్ కుమార్ రెడ్డి

# ప్రజలందరిపై శివుడి ఆశీస్సులుండాలి: కేఎల్ఆర్

## మహేశ్వరం నియోజకవర్గంలో పలు ఆలయాలు సందర్శన

### కిచ్చెన్న వెంట వచ్చిన కాంగ్రెస్‌శేణుల భారీ కాన్వాయ్ లు







ప్రజా గొంతుక ప్రతినిధి,మహేశ్వరం(చిక్కిరి.శ్రీకాంత్): రంగారెడ్డి జిల్లా మహేశ్వరం నియోజకవర్గం మహేశ్వరం మండల కేంద్రంలో....మహాశివరాత్రి పర్వదినం సందర్భంగా ప్రజలందరూ సుఖ సంతోషాలతో ఉండాలని కాంగ్రెస్ నేత, మహేశ్వరం నియోజకవర్గం ఇన్చార్జి కిచ్చెన్నగారి లక్ష్మారెడ్డి అన్నారు.ఇవాళ నియోజకవర్గంలో బడంగ్ పేట, తుక్కుగూడ, మహేశ్వరం మండలాల్లోని ప్రముఖ శివాలయాల్లో కేఎల్ఆర్ ప్రత్యేక పూజలు చేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... రాష్ట్ర ప్రజలందరి కోర్కెలు సహా సీఎం రేవంత్ రెడ్డి ఆశయాలు సైతం నెరవేర్చాలని కోరుకున్నట్లు తెలిపారు.ప్రఖ్యాతిగాంచిన మహేశ్వరం శ్రీ శివగంగా రాజరాజేశ్వరి ఆలయంలో ప్రత్యేక పూజలు చేసి నియోజకవర్గ ప్రజలందరినీ చల్లగా చూడాలని లక్ష్మారెడ్డి వేడుకున్నారు.శివాలయాలతోపాటు హనుమాన్ ఆలయాలను ఒకేసారి సందర్శించటం నా పూర్వజన్మసుకృతంగా భావిస్తున్నట్లు కిచ్చెన్న తెలిపారు.ప్రతీ దేవాలయం వద్ద పూర్ణకుంభంతోపాటు ఘన స్వాగతం పలికారు అర్చకులు, ఆలయ కమిటీ నిర్వాహకులు. కాంగ్రెస్ శ్రేణుల భారీ కాన్వాయ్ ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ సీనియర్ నాయకులు దేప భాస్కర్ రెడ్డి, పాండు రంగారెడ్డి, కృష్ణా నాయక్, బోయపల్లి గోవర్థన్ రెడ్డి, జంగారెడ్డి, రాజునాయక్, పాండు రంగారెడ్డి, ఎస్సీ సెల్ నరసింహ, ప్రభాకర్ రెడ్డి, ఇజ్రయెల్, మురళీధర్ రెడ్డి, శివ, అందుగుల సత్యనారాయణ, జగన్, రఘువేందర్ రెడ్డి,వెంకటేశ్ గౌడ్ సహా పలువురు కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# వెలాల గట్టు మల్లన్న స్వామిని దర్శించుకున్న

## ఎంపీ వంశీ ఎమ్మెల్యే వివేక్ వెంకటస్వామి దంపతులు



ప్రజా గొంతుక న్యూస్ మంచిర్యాల జిల్లా జైపూర్ మండలం వేలాల గట్టు మల్లన్న మహాశివరాత్రి పర్వదినాన్ని పురస్కరించుకుని ఎంపీ గడ్డం వంశీకృష్ణ ఎమ్మెల్యే వివేక్ వెంకటస్వామి సరోజ దంపతులు గట్టు మల్లన్న కొండ పైకి నడుచుకుంటూ వెళ్లి మల్లన్నను దర్శించుకున్నారు వారికి వేద పండితులు ప్రత్యేక పూజలు నిర్వహించి తీర్థ ప్రసాదాలు అందించినారు నియోజకవర్గ ప్రజలకి మహాశివరాత్రి శుభాకాంక్షలు తెలియజేసినారు జాతరలో భక్తులకు ఇలాంటి ఇబ్బంది కలగకుండా డీసీపీ భాస్కర్ జైపూర్ ఏసిపి శ్రీరాంపూర్ సీఐ జైపూర్ ఎస్సై తగిన ఏర్పాట్లు చేసినారు

# శ్రీ అమ్మపల్లి శివాలయంలో ప్రత్యేక పూజలు చేసిన

## శంషాబాద్ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు గడ్డం శేఖర్ యాదవ్



ప్రజా గొంతుక /రంగారెడ్డి జిల్లా బ్యూరో మహాశివరాత్రి పుణ్యోత్సవం సందర్భంగా అమ్మపల్లి శివాలయంలో భక్తిభావంతో కూడిన ప్రత్యేక పూజలు నిర్వహించబడ్డాయి. ఈ సందర్భంగా శంషాబాద్ మండల్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు గడ్డం శేఖర్ యాదవ్ శివునికి అభిషేకం చేసి, ప్రత్యేక పూజలో పాల్గొన్నారు. శివాలయంలో శివలింగానికి పవిత్ర జలం, పాలు, తుళసి ఆకులు, బిల్వపత్రాలు మరియు ఇతర పూజా సామగ్రితో అభిషేకం చేయబడింది. ఈ సందర్భంగా శివుని ఆరాధనకు భక్తులు వివిధ ప్రదేశాల నుండి వచ్చి పాల్గొన్నారు. గడ్డం శేఖర్ యాదవ్ తన భక్తి భావాన్ని వ్యక్తం చేస్తూ, ఈ పుణ్యోత్సవం సందర్భంగా ప్రజలందరికీ శివుని కృప, ఆశీర్వాదాలు లభించాలని కోరుకున్నారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న భక్తులు,ప్రజలు శివుని నామస్మరణ చేస్తూ, ఈ పుణ్యోత్సవం యొక్క పవిత్రతను మరింతగా ఎక్కువ చేసారు. శివాలయం చుట్టూ భక్తి మరియు ఆనందం యొక్క వాతావరణం నెలకొంది. మహాశివరాత్రి పుణ్యోత్సవం సందర్భంగా అమ్మపల్లి శివాలయంలో జరిగిన ఈ ప్రత్యేక పూజలు భక్తుల మనస్సులను శాంతి మరియు ఆనందంతో నింపాయి. గడ్డం శేఖర్ యాదవ్ తన భక్తి భావాన్ని వ్యక్తం చేస్తూ, ఈ పుణ్యోత్సవం యొక్క ప్రాముఖ్యతను మరింతగా హైలైట్ చేశారు.

# శివనామస్మరణతో మార్మోగిన పాంబండ పుణ్యక్షేత్రం

## వైభవంగా మహాశివరాత్రి ఉత్సవాలు.

### దేవాలయ కార్యనిర్వాహణ అధికారి బాలనర్సయ్య,చైర్మన్ కోట్ల మహిపాల్ రెడ్డి.

కుల్కచర్ల, ప్రజా గొంతుక (ఘంటసాల) వికారాబాద్ జిల్లా కుల్కచర్ల మండల పరిధిలోని ఏకశిలా పార్వతంగా పేరు పొందిన పాంబండ పుణ్యక్షేత్రంలో కన్నులపండువగా శివపార్వతుల కల్యాణంను దేవాలయ కార్యనిర్వాహణ అధికారి బాలనర్సయ్య,దేవాలయ చైర్మన్ కోట్ల మహిపాల్ రెడ్డి నిర్వహించినారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ హరహర మహాదేవ.. శంభోశంకర.. ఓం నమః శివాయ..నమః ఇలా ముక్కంటి నామస్మరణతో ఏకశిలా పర్వతం మార్మోగిందని అన్నారు. మహాశివరాత్రి సందర్భంగా వేకువజాము నుంచే భక్తజనంతో శైవక్షేత్రాలన్నీ కిటకిటలాడాయని పేర్కొన్నారు. జిల్లా వ్యాప్తంగా భక్తి శ్రద్ధలతో,ఆధ్యాత్మిక వాతావరణం నెలకొన్నదని అన్నారు. ఉపవాస దీక్షలతో రామలింగేశ్వర స్వామీ దర్శనం కోసం భక్తులు బారులు తీరారు. జాగరణ చేసే భక్తులు సాయంత్రం శివుని దర్శనం కోసం వేలాదిగా తరలివచ్చారు. ఈ కార్యక్రమంలో దేవాలయ కార్యవర్గ సభ్యులు,అర్చకులు,భక్తులు పాల్గొన్నారు.







# మహేశ్వరం మండలకేంద్రంలో కొండా విశ్వేశ్వర్ రెడ్డి జన్మదిన వేడుకలు

### శివగంగ శ్రీ రాజరాజేశ్వరస్వామి దేవాలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించిన చేవెళ్లఎంపీ కొండా విశ్వేశ్వర్ రెడ్డి మరియు శ్రీరాములు అందెల

### విద్యార్థులకు స్కాలర్షిప్ చెక్కులు అందజేసిన చేవెళ్ల పార్లమెంట్ సభ్యులు కొండా విశ్వేశ్వర్ రెడ్డి







ప్రజా గొంతుక ప్రతినిధి,మహేశ్వరం(చిక్కిరి శ్రీకాంత్): రంగారెడ్డి జిల్లామహేశ్వరం నియోజకవర్గం మహేశ్వరం మండల బిజెపి అధ్యక్షులు యదిష్ ఆధ్వర్యంలో.... నిర్వహించినటువంటి చేవెళ్ల పార్లమెంట్ సభ్యులు కొండా విశ్వేశ్వర్ రెడ్డి జన్మదిన వేడుకలకు విశ్వేశ్వర్ రెడ్డి హాజరై జస్టిస్ కొండా మాధవరెడ్డి ఫౌండేషన్ పేరిట గత సంవత్సరం మహేశ్వరం మండలంలో ప్రభుత్వ పాఠశాలలో పదవ తరగతిలో అగ్రస్థానం పొందినటువంటి విద్యార్థిని విద్యార్థులకు రంగారెడ్డి జిల్లా అధ్యక్షులు బొక్క నరసింహారెడ్డి గారు, బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు, మహేశ్వరం నియోజకవర్గం ఇంచార్జ్ అందెల శ్రీరాములు యాదవ్ తో కలిసి స్కాలర్షిప్ చెక్కులను అందజేశారు. అనంతరం మహేశ్వరం మండల కేంద్రంలో ప్రసిద్ధిగాంచిన శ్రీ శివగంగ రాజరాజేశ్వర స్వామి ఆలయంలో స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు ఈ సందర్భంగా ప్రజలందరికీ మహాశివరాత్రి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో అసెంబ్లీ కన్వీనర్ దేవేందర్ రెడ్డి, జిల్లా ప్రధాన కార్యదర్శి మిద్దె సుదర్శన్ రెడ్డి, జిల్లా కార్యదర్శి యాదయ్య, మాజీ ఎంపీటీసీ సభ్యులు సుదర్శన్ యాదవ్, మాజీ సర్పంచులు సురేష్, శంకర్, రఘుపతి గౌడ్, బీజేవైఎం అధ్యక్షులు వనంపల్లి శ్రవణ్, బిజెపి సీనియర్ నాయకులు దేశ్యా నాయక్, మునావత్ దేవేందర్, చింటూ, బడంగ్పేట్ కార్పొరేషన్ అధ్యక్షులు రామకృష్ణారెడ్డి, కందుకూరు మండల అధ్యక్షులు నిమ్మ అంజిరెడ్డి, రాష్ట్ర ఎస్సీ మోర్చా నాయకులు మందపాండు మాజీ కార్పొరేషన్ అధ్యక్షులు చెరుకుపల్లి వెంకట్ రెడ్డి బిజెపి, బీజేవైఎం నాయకులు మరియు విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.



# వెంకన్న మృతి పట్ల దర్యాప్తు వేగవంతం చేయాలి

(ప్రజా గొంతుక న్యూస్ ప్రతినిధి)నాగార్జున సాగర్ నియోజక వర్గం:ఫిబ్రవరి:26 నల్లగొండ జిల్లా నాగార్జున సాగర్ నియోజక వర్గం ఎర్రబెల్లి గ్రామంలోని సిలికాన్ క్వారీలో జరిగిన బిల్లకంటి వెంకన్న మృతి పట్ల దర్యాప్తు వేగవంతం చేయడంలో పోలీసుల నిర్లక్ష్యం కనబడుతుందని కెవిపిఎస్ జిల్లా అధ్యక్షులు కొండేటి శ్రీను, ఎమ్మార్పీఎస్ జిల్లా కార్యదర్శి బొజ్జ చిన్నమాదిగ బుధవారం నిడమనూరు లో మాట్లాడుతూ సంఘటన జరిగి నెల రోజులు గడుస్తున్న కేసులో పురోగతి లేదని సీసీ కెమెరా ఫుటేజ్ ని క్షుణ్ణంగా పరిశీలించి దోషులను పట్టుకుని శిక్షించాలని వారు కోరారు, మృతుడి కాల్ డేటాను సేకరించాలని సీసీ కెమెరాలో కనిపించిన అపరిచిత వ్యక్తిని గుర్తించాలన్నారు, క్వారీలో జరిగిన సంఘటనకు క్వారీ యజమాని బాధ్యత తీసుకోవాలని, ఇంత జరిగిన క్వారీ యజమానిని ఇంతవరకు పోలీసులు విచారణ చేపట్టకపోవడం అనుమానాలకు తావిస్తుందని వారన్నారు, అక్రమంగా క్వారీ నిర్వహిస్తూ ప్రజాధనాన్ని లూటీ చేస్తున్నాడని గడువు మిగిసిన అధికారులను మచ్చిక చేసుకొని దందాకు పాల్పడుతున్న పట్టించుకునే వారే లేరన్నారు క్వారీలో ఆసాంఘిక కార్యకలాపాలు జరుగుతున్నాయని, వార్తలో స్తున్నాయని వారు పేర్కొన్నారు, వెంకన్న శరీరంపై గాయాలు ఉండి ఉరివేసుకొని ఆత్మహత్య చేసుకొని చనిపోవడంతో అనుమానాలు ఉన్నాయని ఫిర్యాదు చేసిన నేటికీ పట్టించుకోకపోవడం పోలీసులు నిర్లక్ష్యం చేయడం సరైనది కాదని వారు అన్నారు, వెంటనే విచారణ వేగవంతం చేసి సిసి ఫుటేజ్ లో అపరిచిత వ్యక్తిని గుర్తించి దోస్తులను శిక్షించి బాధిత కుటుంబానికి న్యాయం చేయాలని, వెంకన్న కుటుంబానికి ప్రభుత్వం ఉద్యోగం, ఇందిరమ్మ ఇల్లు, 3 ఎకరాల ప్రభుత్వభూమి, ఇచ్చి బాధిత కుటుంబాన్ని ఆదుకోవాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారుఈ కార్యక్రమంలో ప్రజా సంఘాల నాయకులు వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా సహాయ కార్యదర్శి కందుకూరి కోటేష్, ఎమ్మార్పీ జిల్లా బొజ్జ పుల్లయ్య, సిఐటియు మండల కన్వీనర్ కోమాండ్ల గురువయ్య, కొంచెం శేఖర్ బొజ్జ ఈదయ్య తదితరులు పాల్గొన్నారు



ఘనంగాకొండా విశ్వేశ్వర్‌రెడ్డి జన్మదినవేడుకలు

జస్టిస్ కొండా మాధవరెడ్డి ఫౌండేషన్ సహకారంతో విద్యార్థులకుస్కాలర్షిప్ చెక్కులనుఅందించినశ్రీరాములు అందెల



ప్రజా గొంతుక ప్రతినిధి,మహేశ్వరం(చిక్కిరి శ్రీకాంత్): రంగారెడ్డి జిల్లా మహేశ్వరం నియోజకవర్గం బడంగ్ పేట్ మున్సిపల్ కార్పొరేషన్ బిజెపి అధ్యక్షులు రాళ్ల గూడెం రామకృష్ణారెడ్డి మరియు రామిడి వీర కర్ణ రెడ్డి ఆధ్వర్యంలో చేవెళ్ల పార్లమెంట్ సభ్యులు చేవెళ్ల పార్లమెంట్ కొండా విశ్వేశ్వర్ రెడ్డి జన్మదిన వేడుకలు మహేశ్వరం నియోజకవర్గ బిజెపి కార్యాలయంలో ఘనంగా నిర్వహించారు ఈ యొక్క కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు, మహేశ్వరం నియోజకవర్గ ఇన్చార్జ్ అందెల శ్రీరాములు యాదవ్ హాజరై వేడుకలను ప్రారంభించారు. ఈ సందర్భంగా శ్రీరాములు జస్టిస్ కొండ మాధవ రెడ్డి ఫౌండేషన్ సహకారంతో పార్లమెంట్ సభ్యులు కొండా విశ్వేశ్వర్ రెడ్డి ఆదేశాల మేరకు కార్పొరేషన్ లోని ప్రభుత్వ పాఠశాలలో మరియు సరస్వతి శిశు మందిర్ లో గత సంవత్సరం పదవ తరగతిలో ప్రథమ స్థానం స్కాలర్షిప్ చెక్కులను అందించారు. అనంతరం శ్రీరాములు మాట్లాడుచదువులు చదువుకొని మంచి ఉద్యోగాలు సాధించుకునేలా లక్ష్యం పెట్టుకుని ముందుకు వెళ్లాలని అలాగే తాము చదువుకున్న పాఠశాలకు రానున్న రోజుల్లో ఏదో ఒక రకంగా సేవలను అందించాలని కోరారు. జస్టిస్ కొండ మాధవరెడ్డి ఫౌండేషన్ పేరుతో కొండ విశ్వేశ్వర్ రెడ్డి పార్లమెంట్ పరిధిలో ఉన్నటువంటి అన్ని నియోజకవర్గాలలో ఎన్నో సేవా కార్యక్రమాలు నిరంతరం కొనసాగుతున్నాయని రానున్న రోజుల్లో మరిన్ని సేవా కార్యక్రమాలు చేసే శక్తిని ఆ భగవంతుడు ప్రసాదించాలని కోరుకున్నారు. ఈ కార్యక్రమంలో మాజీ కార్పొరేషన్ అధ్యక్షులు చెరుకుపల్లి వెంకట్ రెడ్డి, బడంగ్ పేట్ మాజీ సర్పంచ్ రాష్ట్ర ఓబిసి మోర్చా నాయకులు నడికుడ యాదగిరి, మాజీ కార్పొరేటర్లు నిమ్మల సునీత శ్రీకాంత్ గౌడ్, గూడెపు ఇంద్రసేన, దడిగ శంకర్, గడ్డం లక్ష్మారెడ్డి, సహకార బ్యాంకు డైరెక్టర్ పెత్తుల పుల్లారెడ్డి బిజెపి సీనియర్ నాయకులు ఏనుగు రాంరెడ్డి, కొంతం ప్రకాష్ రెడ్డి, రేసు నరసింహారెడ్డి, నిమ్మల రవికాంత్ గౌడ్, తోట అరేందర్ రెడ్డి, శశివర్ధన్ రెడ్డి లక్ష్మీనారాయణ యాదవ్ బీజేవైఎం నాయకులు ప్రవీణ్ గౌడ్, సతీష్ నంద, అడికే రవితేజ మరియు విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.



# నాగ చైతన్య నుంచి సమంత

## ఎంత భరణం తీసుకుందో తెలుసా..?

ప్రజా గొంతుక న్యూస్ ప్రతినిధి/భద్రాద్రి కొత్తగూడెం జిల్లా నాగ చైతన్య, శోభిత నిశ్చితార్థంతో హీరోయిన్ సమంత మరోసారి వార్తల్లో నిలిచారు. నాగచైతన్య, సమంత ప్రేమించి పెళ్లి చేసుకున్న సంగతి అందరికి తెలిసిన విషయమే. పెళ్లైన కొన్నాళ్లకే వీరి మధ్య అభిప్రాయభేదాలు తలెత్తడంతో ఈ జంట విడాకులు తీసుకున్నారు. అయితే వీరు ఎందుకు విడాకులు తీసుకున్నారనే విషయం ఇప్పటి వరకు బయటకు రాలేదు. అయితే విడాకుల విషయంలో అభిమానులు రెండు వర్గాలుగా విడిపోయి.. సమంతది తప్పంటే.. లేదు నాగచైతన్యదే తప్పని సోషల్ మీడియా వేదికగా యుద్ధం చేశారు. మంతతో విడాకుల తీసుకున్న తర్వాత తెలుగు హీరోయిన్ శోభిత ధూళిపాళతో రిలేషన్‌లో ఉన్నాడనే పుకార్లు షికార్లు చేశాయి. సమంతతో విడిపోయిన తర్వాత శోభితతో నాగ చైతన్య సీక్రెట్‌గా రిలేషన్ మెయిన్‌టైన్ చేశారు. అభిమానులకు షాకిస్తూ శోభిత ధూళిపాళను నాగ చైతన్య రెండో వివాహం చేసుకున్నాడు. అయితే నాగ చైతన్య, శోభిత పెళ్లిపై సమంత స్పందిస్తారని అంతా భావించారు. కానీ ఆమె దీనిపై మౌనంగా ఉండిపోయారు. కేవలం అభిమాని పెళ్లి ప్రపోజల్‌పై మాత్రమే ఆమె రియాక్ట్ అయ్యారు. ఇదిలా ఉంటే నాగ చైతన్య నుంచి విడాకులు తీసుకున్న సమయంలో సమంత భరణానికి సంబంధించిన వార్త చక్కర్లు కొడుతోంది. విడాకుల సమయంలో నాగ చైతన్య ఫ్యామిలీ సమంతకు రూ. 200 కోట్ల రూపాయిల వరకు ఆఫర్ చేసినట్టు తెలుస్తోంది. అయితే ఆ డబ్బును తీసుకోవడానికి సమంత ఒప్పుకోలేదట. విడాకుల సమయంలో సమంత ఎమోషనల్ అవుతూ.. తాను ఎవరి మీద ఆధారపడి పైకి రాలేదని, ఎటువంటి బ్యాగ్రౌండ్ లేకుండా వచ్చి స్టార్‌గా మారానని, కాబట్టి ఎవరి మద్దతు, సహాయసహకారాలు నాకు అవసరం లేకుండానే నా మిగిలిన జీవితాన్ని కొనసాగిస్తానంటూ సమంత తెగేసి చెప్పిందట. దీంతో నాగ చైతన్య నుంచి సింగిల్ రూపి కూడా తీసుకోకుండా అక్కినేని ఫ్యామిలీ నుంచి సమంత బయటకు వచ్చేసిందట. ప్రస్తుతం ఈ వార్త నెట్టింట వైరల్‌గా మారింది. దీనిపై సమంతకు మద్దతుగా కొందరు నెటిజన్లు రియాక్ట్ అవుతూ.. నాగ చైతన్య సమంత లాంటి గ్రేట్ పర్సన్‌ను మిస్ చేసుకున్నారంటూ పోస్టులు పెడుతున్నారు.



# మృతురాలి కుటుంబానికి ఆర్థిక సహాయం చేసిన యువ నాయకులు కానం ప్రేమ్ కుమార్ గౌడ్

ప్రజా గొంతుక / రంగారెడ్డి జిల్లా బ్యూరో కొండారెడ్డిపల్లి గ్రామంలో కుమ్మరి రాములమ్మ నిన్న రాత్రి మరణించడం జరిగింది. ఈ విషయం తెలుసుకున్న యువ నాయకులు,కానం ప్రేమ్ కుమార్ గౌడ్,వారి కుటుంబానికి ప్రగాఢ సానుభూతి తెలియజేశారు. ఈ సందర్భంగా, అంత్యక్రియల నిమిత్తం 5,000 ఐదు వేల రూపాయలులి ఆర్థిక సహాయంగా కానం ప్రేమ్ కుమార్ గౌడ్ తన తండ్రి రవీందర్ గౌడ్ ద్వారా అందజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలు ప్రముఖులు కుమ్మరి సత్యనారాయణ,కానం యాదయ్యగౌడ్,శివ,దశరథ్,లింగం,కర్ణాకర్ పాల్గొన్నారు. వారు కుటుంబ సభ్యులకు తమ సానుభూతిని తెలియజేసి, ఈ దుఃఖ సమయంలో కుటుంబానికి మద్దతు అందించారు. కుమ్మరి రాములమ్మ మరణం గ్రామ ప్రజలందరికీ బాధను కలిగించింది. యువ నాయకులు కానం ప్రేమ్ కుమార్ గౌడ్, గ్రామ పెద్దలు కుటుంబానికి అందించిన సహాయం మరియు సానుభూతి ఈ కష్ట సమయంలో కుటుంబానికి ఓదార్పునిచ్చాయి. లిలికుమ్మరి రాములమ్మ ఆత్మకు శాంతి లభించాలని ప్రార్థిస్తున్నాము. కానం ప్రేమ్ కుమార్ గౌడ్ యొక్క ఈ సహాయం, సానుభూతి సమాజంలో సేవా భావనకు ఒక ఉదాహరణగా నిలుస్తుంది. ఆయన వంటి యువ నాయకులు సమాజంలో సానుకూల మార్పుకు దోహదపడుతున్నారు.

## శతాధిక వృద్ధురాలు మృతి



ప్రజా గొంతుక ప్రతినిధి /శాయంపేట ఫిబ్రవరి 26 :హనుమకొండ జిల్లా శాయంపేట మండలం మైలారం గ్రామానికి చెందిన జక్కుల మల్లమ్మ (106) మృతి చెందారు ఆమెకు నలుగురు కుమారులు, ముగ్గురు కుమార్తెలు ఉండగా వారి కొడుకులుకు, కూతుళ్లుకు మొత్తం 28 మంది మనవాళ్లు,మనవరాలు, ముని మనవరాలు ఉన్నారు మల్లమ్మ ఇతరుల మీద ఆధారపడలేదు 100 సంవత్సరాలు దాటినా కూడా మంచి ఆరోగ్యవంతమైన జీవితం గడిపినట్లు గ్రామస్తులు తెలిపారు.

## శివరాత్రి పండగ రెండింతల పండ్ల ధరలు.

శివంపేట.ప్రజా గొంతుకు న్యూస్, ఫిబ్రవరి 26 :శివరాత్రి పర్వదినం సందర్భంగా పండ్ల ధరలు మండిపోతున్నాయి. సామాన్యులు కొనలేని విధంగా వ్యాపారులు అధిక పండ్లు విక్రయిస్తున్నారని బుధవారం కొనుగోలుదారులు ఆవేదన వ్యక్తం చేశారు. మండల కేంద్రమైన శివ్వంపేటలో ఏర్పాటు చేసిన పండ్ల వ్యాపారులు ఇష్టానుసారం అధిక ధరలకు విక్రయిస్తుండడంతో పలు గ్రామాల నుంచి కొనుగోలు చేయడానికి వచ్చిన కొనుగోలుదారులు అవాక్కయ్యారు. శివరాత్రి పర్వదినం సందర్భంగా మహాదేవుడు శివునికి ఉపవాస దీక్షలు చేసిన భక్తులు సాయంత్రం పండ్లతోనే ఉపవాస దీక్షలు విరమిస్తారు. దీనితో నిరుపేదలు సైతం పండ్లను కొనుగోలు చేస్తారు. దీనిని ఆసరాగా చేసుకున్న వ్యాపారులు ఏకంగా పండ్ల ధరలు రెండింతలుగా విక్రయించడంతో చాలీచాలని పండ్లను తీసుకొని వెనుతిరిగారు.

## మేళ్ల చెర్వు స్వయంభూ శంభు లింగేశ్వర స్వామి జాతరలో

### డ్రగ్స్ వినియోగం ప్రాణాంతకండ్రగ్స్ వినియోగంపై అవగాహన కల్పిస్తున్న సామాజిక కార్యకర్త



ప్రజా గొంతుక న్యూస్, (ఫిబ్రవరి 26) సూర్యాపేట: డ్రగ్స్ వినియోగం ప్రాణాంతకమని సూర్యాపేట జిల్లా గోరెంట్ల ప్రభుత్వ ఉన్నత పాఠశాల తెలుగు ఉపాధ్యాయులుగా విధులు నిర్వహిస్తూ, సమాజంలో మార్పులు తీసుకురావడానికి తన వంతు గా కృషి చేస్తున్నట్లు సామాజిక కార్యకర్త రాచకొండ ప్రభాకర్ బుధవారం తెలిపారు. సూర్యాపేట జిల్లా మేళ్లచెరువు స్వయంభూ శంభు లింగేశ్వర స్వామి జాతరలో విస్తృతంగా మైకు ద్వారా ప్రచారం చేస్తూ, కరపత్రాలు పంపిణీ చేస్తూ, బ్యానర్ తో నో డ్రగ్స్ సేవ్ లైఫ్ అనే నినాదంతో అవగాహన కల్పించి మాట్లాడారు. ధూమపానం, మద్యపానం, మాదక ద్రవ్యాలు, ప్రమాదకరమని వాటి నిర్మూలించాలని విస్తృతంగా ప్రచారం నిర్వహిస్తున్నారు. డ్రగ్స్ వాడకం వలన ఇటీవలి కాలంలో ఎంతో మంది అనారోగ్యానికి గురై ఎంతోమంది మరణిస్తున్నారని చెప్పారు. వీటి వలన యువత పెడదారిన పడుతున్నారని వారిలో మార్పు రావడానికి తన వంతుగా కృషి చేస్తున్నానని తెలిపారు.

## ప్రజలందరికీ శివరాత్రి శుభాకాంక్షలు

41వ డివిజన్ యువజన కాంగ్రెస్ నాయకుడు కలకోట్ల యాకూబ్ ప్రజా గొంతుక న్యూస్/వరంగల్ జిల్లా/ప్రతినిధి(నవీన్):శివతత్వం సర్వ మానవకోటికి సదా అనుసరణీయం ప్రజలందరూ భక్తిశ్రద్ధలతో శివరాత్రి పండుగను జరుపుకోవాలి.ఈ పర్వదినాన భక్తులు చేపట్టే ఉపవాస దీక్షలు,రాత్రి జాగరణ వంటి ఆధ్యాత్మిక కార్యక్రమాలు ప్రతి ఒక్కరిలో ఆత్మశుద్ధిని,పరివర్తనను కలిగిస్తాయి.భక్తిశ్రద్ధలతో శివరాత్రి పర్వదినాన్ని జరుపుకుంటున్న భక్తులందరికి ఈశ్వర కటాక్షం కలగాలని మనసారా కోరుకుంటున్నా.





## మహాశివరాత్రి పర్వదినం సందర్భంగా


### పలు దేవాలయాల్లో ప్రత్యేక పూజలు నిర్వహించిన కుడా ఛైర్మన్

ప్రజా గొంతుక న్యూస్/వరంగల్ జిల్లా/ప్రతినిధి(నవీన్):ప్రజలకు మహాశివరాత్రి శుభాకాంక్షలు తెలిపారు.మహాశివరాత్రిని పురస్కరించుకొని ఉమ్మడి జిల్లాల లోని ప్రముఖ శైవక్షేత్రాలైన చారిత్రాత్మక వెయ్యి స్థంభముల దేవాలయం,హనుమకొండలోని సిద్ధేశ్వర ఆలయం,మడికొండలో దక్షిణ కాశీగా పేరొందిన మెట్టుగుట్ట శ్రీ మెట్టు రామలింగేశ్వర స్వామి దేవాలయం,పరకాల పట్టణంలోని శ్రీ కుంకుమేశ్వర స్వామి దేవాలయం, ఆత్మకూరు లోని పంచకూట శివాలయం,సంగెంలోని సంఘామేశ్వర స్వామి దేవాలయం,కుంటపల్లి రామలింగేశ్వర దేవాలయాన్ని,చింతలపల్లి మరియు కాట్రపెల్లి శివాలయాలను ఈరోజు దర్శించుకొని ప్రత్యేక పూజలు నిర్వహించారు.ఈ సందర్భంగా ఆలయ చైర్మన్,పూజారులు స్వాగతం పలికారు.శివరాత్రి రోజున భక్తి శ్రద్ధలతో శివనామం జపిస్తూ చేపట్టే ఉపవాస దీక్షలు,రాత్రి జాగరణ,పూజలు,అభిషేకాలు వంటి ఆధ్యాత్మిక కార్యక్రమాలు ప్రతి ఒక్కరిలో ఆత్మశుద్ధిని,పరివర్తనను కలిగిస్తాయని అన్నారు. ప్రజలు భక్తిశ్రద్ధలతో శివరాత్రి పండుగను జరుపుకోవాలని ఈసందర్భంగా ఆకాంక్షించారు.

## విశ్వేశ్వర ఆలయంలో ప్రత్యేక పూజలు

### శివనామస్మరణతో మార్మోగుతున్న ఆలయాలు.
### ఉదయం నుండే మహాశివుని దర్శనం కోసం క్యూ.
### భక్తులు నమస్కారం శివనామ స్వరం మొక్కులు.








ప్రజా గొంతుక న్యూస్/జమ్మికుంట టౌన్జమ్మికుంట శ్రీ విశ్వేశ్వర ఆలయంలో శివరాత్రి పర్వదిరాన భక్తులు ప్రత్యేక పూజలు, అభిషేకాలు నిర్వహించడం జరిగింది. అందులో భాగంగా భక్తులు అధిక సంఖ్యలో వచ్చి భక్తిశ్రద్ధలతో శివనామ స్వరం మొక్కులు సమర్పించుకోవడం జరిగింది. పండితుడు మాట్లాడుతూ హిందువులు ఎంతో పవిత్రంగా జరుపుకునే అత్యంత ప్రాముఖ్యత కలిగిన పండుగల్లో మహాశివరాత్రి ఒకటి. మహాశివరాత్రి రోజున హిందువులు ప్రతి ఒక్కరు మహాశివుడిని పూజించి ప్రత్యేకమైన ఉపవాసాలు పాటిస్తారు. అంతేకాకుండా ఈరోజు భారతదేశ వ్యాప్తంగా ఉన్న శివాలయాలంతా శివనామ స్మరణతో మారుమోగిపోతాయి. ఈరోజు ప్రత్యేకమైన ఉపవాసాలతో పాటు జాగరణ చేయడం వల్ల ఎన్నో పాపాల నుంచి విముక్తి కలుగుతుందని పురాణాల్లో పేర్కొన్నారు. ఈ సందర్భంగా అన్నపూర్ణ సేవా సమితి ఆధ్వర్యంలో భక్తులకు అన్నప్రసాదాలు అందజేయడం జరిగింది. అలాగే వాసవి క్లబ్ సభ్యులు ఉదయం సేవా కార్యక్రమంలో పాల్గొనడం జరిగినది. సాయంత్రం ప్రసాద వితరణ చేయడం జరిగింది ఈ కార్యక్రమానికి అధ్యక్షుడు అయితు రమేష్, సెక్రటరీ ట్రెజరర్ రేణికుంటరాజు, జిల్లా బాధ్యులు శ్రీనివాస్, వాసవి క్లబ్ సభ్యులు దొడ్డ వెంకటేశ్వర్లు, కాశం నాగరాజు, అయితు శ్రీనివాస్, మరియు కార్యవర్గ సభ్యులు పాల్గొన్నారు. వాసవి క్లబ్ ఆధ్వర్యంలో సాయంత్రం వేళలో భక్తులకు ప్రసాదాలు వితరణ చేయడం జరిగింది.






## 350 కి.మీ.అరగంటలోనే!

ప్రజా గొంతుక న్యూస్ ప్రతినిధి/భద్రాద్రి కొత్తగూడెం జిల్లాభారత తొలి హైపర్‌లూప్ టెస్ట్ ట్రాక్ సిద్ధం.. సాకారమైతే 350 కి.మీ.అరగంటలోనే!నేలపైనే విమాన వేగంతో ప్రయాణికులను గమ్యస్థానాలకు చేర్చే హైపర్‌లూప్ ప్రాజెక్టుపై భారత్ కీలక ముందడుగు వేసింది. ఈ రవాణా వ్యవస్థకు సంబంధించిన పరిజ్ఞానాలను పరీక్షించడానికి ఉద్దేశించిన దేశ తొలి 'హైపర్‌లూప్ టెస్ట్ ట్రాక్ సిద్ధమైంది'.నేలపైనే విమాన వేగంతో ప్రయాణికులను గమ్యస్థానాలకు చేర్చే హైపర్‌లూప్ ప్రాజెక్టుపై భారత్ కీలక ముందడుగు వేసింది. ఈ రవాణా వ్యవస్థకు సంబంధించిన పరిజ్ఞానాలను పరీక్షించడానికి ఉద్దేశించిన దేశ తొలి 'హైపర్‌లూప్ టెస్ట్ ట్రాక్ సిద్ధమైంది'. 422 మీటర్ల పొడవైన ఈ ట్రాక్‌ను రైల్వే మంత్రిత్వశాఖ తోడ్పాటుతో మద్రాస్ ఐఐటీ అభివృద్ధి చేసింది. ఈతరహా రవాణా వ్యవస్థ సాకారమైతే 350 కిలోమీటర్ల దూరంలోని గమ్యస్థానాన్ని అరగంటలోపే చేరుకోవచ్చు. ఈ విషయాన్ని రైల్వేశాఖ మంత్రి అశ్వినీ వైష్ణవ్ 'ఎక్స్' వేదికగా మంగళవారం వెల్లడించారు. "ఈ భవిష్యత్‌తరం రవాణా వ్యవస్థలో కొత్త ఆవిష్కరణల కోసం ప్రభుత్వం, విద్యాసంస్థలు చేతులు కలిపాయి. ఈ ప్రాజెక్టుకు రైల్వే మంత్రిత్వశాఖ నిధులు అందించింది. మద్రాస్ ఐఐటీ ప్రాంగణంలో ఈ టెస్ట్ ట్రాక్ సిద్ధమైంది.ఇది కొత్త పరిజ్ఞానాలను అభివృద్ధి చేయడంలో కీలకపాత్ర పోషిస్తుంది. ఇప్పటికే రెండు విడతల్లో 20 లక్షల డాలర్ల గ్రాంట్‌ను మద్రాస్ ఐఐటీకి ఇచ్చాం. ఈ ప్రాజెక్టును మరింత ముందుకుతీసుకెళ్లడానికి మరో 10 లక్షల డాలర్లను ఇవ్వనున్నాం" అని వైష్ణవ్ పేర్కొన్నారు. త్వరలోనే తొలి వాణిజ్య హైపర్‌లూప్ ప్రాజెక్టును చేపట్టాలని రైల్వేశాఖ భావిస్తోంది. హైపర్‌లూప్‌ను అయిదో రవాణా విధానంగా అభివర్ణిస్తారు.సుదూర ప్రయాణాలకు ఉద్దేశించిన హైస్పీడ్ రవాణా వ్యవస్థ. ఇందులో శూన్యంతో కూడిన గొట్టాలు ఉంటాయి. వీటిలో రైలు బోగీలను పోలిన పాడ్‌లు ప్రయాణిస్తాయి. ఈ విధానంలో మ్యాగ్నెటిక్ లెవిటేషన్ సాంకేతికతను ఉపయోగిస్తారు. ఫలితంగా పాడ్‌ల దిగువ భాగం.. పట్టాలను తాకకుండా దాదాపు అంగుళం మేర గాల్లో ఎగురుతుంటాయి. దీనికితోడు ఇవి ప్రయాణించే గొట్టాల్లో గాలి దాదాపుగా లేకపోవడం వల్ల రాపిడి, వాయు నిరోధకతకు తావుండదు. గంటకు వెయ్యి కి.మీ. వేగాన్ని ఈ పాడ్‌లు అందుకునే వీలుందని చెబుతున్నారు.

## మహాశివరాత్రి సందర్భంగా ప్రత్యేక

### పూజలు నిర్వహించిన చల్లా లక్ష్మీకాంత్, శృతి దంపతులు



ప్రజా గొంతుక న్యూస్, (ఫిబ్రవరి 26) సూర్యాపేట: మహాశివరాత్రి పర్వదినాన్ని పురస్కరించుకొని సూర్యాపేట జిల్లా కేంద్రంలోని శ్రీ సంతోషి మాత దేవాలయంలో వేంచేసి ఉన్న శ్రీ సత్య సాంబ శివ స్వామి వారికి సూర్యాపేట ఆర్యవైశ్య సంఘం కోశాధికారి చల్లా లక్ష్మీకాంత్, శృతి దంపతులు ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ స్వామివారి ఆశీస్సులతో సూర్యాపేట పట్టణ ప్రజలందరూ సుఖ సంతోషాలతో ఉండాలని కోరుకున్నట్లు తెలిపారు. దేవాలయంలో స్వామి వారి దర్శనానికి వచ్చిన సందర్భంగా దేవాలయ కమిటీ సభ్యులు ఇటీవల ఆర్యవైశ్య సంఘం కోశాధికారిగా నియామకం అయిన సందర్భంగా సన్మానించారు. కార్యక్రమంలో శ్రీ సంతోషిమాత దేవాలయం ప్రధాన కార్యదర్శి బ్రాహ్మ0డ్లపల్లి మురళీధర్, కమిటీ సభ్యులు కొత్త మల్లికార్జున్, తాళ్లపల్లి రామయ్య, గోపారపు రాజు, బ్రాహ్మణపల్లి బ్రహ్మయ్య, యామా వెంకటేశ్వర్లు, నూకా రవిశంకర్, చల్లా సత్యనారాయణ, ఉప్పల భాగ్యరేఖ,విజయలక్ష్మి తదితరులు పాల్గొన్నారు..









## శివయ్య కు కోడె దూడ.

ప్రజా గొంతుక న్యూస్ ఫిబ్రవరి 26,కొండమల్లేపల్లి.కొండమల్లేపల్లి మండల పరిధిలోని కొత్తబావి గ్రామానికి చెందిన పిల్లి శ్రీను– సత్తమ్మ దంపతులు మహాశివరాత్రి సందర్భంగా స్థానిక శివాలయంలో ఏడాదిన్నర కోడెదూడను మహా శివుడికి అప్పజెప్పారు. శ్రీను తన కుటుంబ సభ్యులతో కలిసి శివాలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించి కోడెదూడకు అలంకరణ చేసి తన మొక్కును తీర్చుకున్నారు. ఈ సందర్భంగా మాజీ ఎంపీటీసీ పిల్లి రామస్వామి మాట్లాడుతూ మహాశివరాత్రి సందర్భంగా గ్రామ ప్రజలు శివాలయంలో పూజలు జరుపుకోవడం సంతోషకరమన్నారు. గ్రామానికి చెందిన యువరైతు దేవుడికి కోడె దూడను అప్పజెప్పడం సంతోషదాయకమన్నారు. దీనివలన ప్రజలలో భక్తి భావం పెరగడంతో పాటు ఆవులకు సంతాన ఉత్పత్తి సమయంలో కృత్రిమ దర్భ గర్భాదారణ కాకుండా ఆవులున్న రైతులకు ఉపయోగపడుతుందన్నారు. ఈ కార్యక్రమంలో ఏరుకొండ రాము ,పిల్లి కృష్ణ,ఉప్పల ఎంకయ్య ,రాజమోని యాదయ్య, మాజీ వార్డు సభ్యుడు దాసరి దుర్గయ్య, పిల్లి వెంకటయ్య, వీరగట్ల వెంకన్న, పిల్లి గిరి, మావిళ్ళ వెంకన్న ,పిల్లి శ్రీను, తదితరులు పాల్గొన్నారు.

# వైభవంగా ఏడుపాయల జాతర

## పట్టువస్త్రాలు సమర్పించిన మంత్రి దామోదర్ రాజనర్సింహ




ప్రజాగొంతుక (పాపన్నపేట ఫిబ్రవరి 26)ప్రసిద్ధ పుణ్యక్షేత్రం ఏడుపాయల మహాశివరాత్రి జాతర సందర్భంగా వనదుర్గభవని మాతకు రాష్ట్ర వైద్యా ఆరోగ్య శాఖ మంత్రి దామోదర్ రాజనర్సింహ పట్టు వస్త్రాలు సమర్పించారు..ఈ సందర్భంగా ఆయనకు పూర్ణకుంభంతో ఆలయ అర్చకులు, ఆలయ ఈవో చంద్ర శేఖర్ ఘన స్వాగతం పలికారు. మంజీరా నది పాయలలో ఏర్పాటుచేసిన శివుడు, లింగం, గోవుల భారీ సెట్టింగ్. వద్ద మంత్రి దామోదర్ రాజనర్సింహ ప్రత్యేక పూజలు నిర్వహించి జాతరకు శ్రీకారం చుట్టారు. భక్తుల సౌకర్యార్థం ఎర్పాటు చేసిన ఉచిత ఆర్టీసీ బస్సును మంత్రి ప్రారంభించారు. రాష్ట్ర ప్రజలు ఆయురారోగ్యాలతో, పాడిపంటలతో, సుభిక్షంగా ఉండాలని అమ్మవారిని మొక్కుకున్నట్లు మంత్రి గారు తెలిపారు..ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ మెదక్ జిల్లా ఏడుపాయల వనదుర్గ అమ్మవారి వైభవంగా మహాశివరాత్రి ఉత్సవాలు.. ఘనంగా నిర్వహిస్తున్నట్లు వివరించారు.నేడు అమ్మవారి ఆలయంలో శివరాత్రి జాగారాలు, పూజలురాష్ట్రవ్యాప్తంగా వేలాదిగా తరలివచ్చిన భక్తులు ఏడుపాయల వనదుర్గ అమ్మవారి ఆలయంలో మహాశివరాత్రి జాతర ఉత్సవాలు బుధవారం ప్రారంభమయ్యాయి అని తెలిపారు.భక్తులు మెచ్చే కోరిన కోరికలు తీర్చే దేవతగా పిలవబడే వనదుర్గ అమ్మవారి జాతరకు రాష్ట్ర వ్యాప్తంగా వేలాది మంది పిల్లాపాపలతో జాతరకు తరలిరావడంతో ఆలయ పరిసరాలు కిక్కిరిసిపోతాయని అని అన్నారు. నేడు వనదుర్గ అమ్మవారి ఆలయంలో మహాశివరాత్రి సందర్భంగా ప్రత్యేక పూజలు, జాగారాలు ఉండేందుకు భక్తులు చేరుకున్నారని వివరించారు. వీరంతా వనదుర్గ గుడి ప్రదేశంలో ఏర్పాటు చేసిన చలువ పందిళ్ల కింద బస చేశారు. తాగునీరు, మరుగుదొడ్లు, బస్సులు, విద్యుత్ దీపాలతో అలంకరణ, భక్తులకు త్వరగా దర్శనం కల్గించేందుకు ప్రత్యేక ఏర్పాట్లు చేశామన్నారు. ఈ క్రమంలో ఏడుపాయల్లో భక్తుల రద్దీ నెలకొంది. అని చెప్పారు. జాతర సందర్భంగా వనదుర్గా భవాని మాత ప్రధాన ఆలయాన్ని, మండపాన్ని, ధ్వజస్తంభాన్ని రంగు రంగుల పువ్వులతో శోభాయమానంగా అలంకరించాలన్నారు.ఏడుపాయల మహా జాతర ప్రధానంగా మూడు రోజులు జరుగుతుంది. నేడు మహాశివరాత్రి, రెండో రోజు జాతర వేడుకల్లో ప్రధాన ఘట్టమైన బండ్ల బోనాలు ఊరేగింపు, మూడో రోజు ఆదివారం రథోత్సవం ఉంటాయన్నారు.ఈ మేరకు భక్తులకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా ఉండేందుకు గాను కలెక్టర్ నేతృత్వంలో సంబంధిత ప్రభుత్వ శాఖల ఆధ్వర్యంలో అవసరమైన అన్ని ఏర్పాట్లు చేశామని తెలిపారు. తాగునీటి వసతి, టాయిలెట్లు, బస్సులు, హెల్త్ క్యాంప్లు, గజ ఈతగళ్లు ఇలా అన్ని జాగ్రత్తలు తీసుకున్నాంమని పేర్కొన్నారు..ఈ కార్యక్రమంలో ఆలయ కార్య నిర్వహణ అధికారి చంద్రశేఖర్ గ్రంధాలయ సంస్థ చైర్మన్ సుహాసిని రెడ్డి, ప్రజా ప్రతినిధులు ప్రభుత్వ అధికారులు పాల్గొన్నారు.



# శ్రీ మల్లికార్జున స్వామిని దర్శనం

## చేసుకున్న రాష్ట్ర అధ్యక్షుడు మీసాల లక్ష్మీనివాస్

ప్రజా గొంతుక /రంగారెడ్డి జిల్లా బ్యూరో చుక్కాపూర్ గ్రామంలోని మల్లప్ప గుట్టపై వెలసిన శ్రీ మల్లికార్జున స్వామి ఆలయాన్ని తెలంగాణ రాష్ట్ర ఉద్యోగుల సంఘం (టీఎస్ఎస్ఓ) రాష్ట్ర అధ్యక్షుడు మీసాల లక్ష్మీనివాస్ ఆదివారం రోజు భక్తిశ్రద్ధలతో సందర్శించారు.స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించిన అనంతరం, ఆలయ ప్రధాన పూజారి మీసాల లక్ష్మీనివాస్‌కు స్వామివారి ఆశీర్వచనాలను అందజేశారు. ఈ సందర్భంగా పూజారి లక్ష్మీనివాస్ కుటుంబానికి ఆరోగ్యం, సంతోషం శ్రేయస్సు కలగాలని స్వామివారి ఆశీస్సులు కోరారు.ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ సభ్యులు, స్థానిక ప్రజలు మరియు భక్తులు పాల్గొని పూజ కార్యక్రమాలను వీక్షించారు. పండితుల వేద మంత్రాలతో ఆలయం పునీతమైంది.కార్యక్రమంలో టి ఎస్ ఎస్ ఓ రాష్ట్ర నాయకులు సుదర్శన్ రఘు ముదిరాజ్ సుధాకర్ సంపత్ చిక్కి, స్వామివారిని దర్శనం చేసుకున్న వారు



# రాష్ట్ర ప్రజలకు మహాశివరాత్రి

## శుభాకాంక్షలు తెలిపిన రొడ్డ అజయ్ కుమార్

ప్రజా గొంతుక న్యూస్ ప్రతినిధి హైదరాబాద్ :- మహాశివరాత్రి పర్వదినం సందర్భంగా తెలంగాణలో శివరాత్రి వేడుకలు వైభవంగా జరుగుతున్నాయి. ఈ సందర్భంగా రోడ్డ విజయలక్ష్మి కిష్టయ్య ఫౌండేషన్ చైర్మన్ రోడ్డ అజయ్ కుమార్ రాష్ట్ర ప్రజలకు మహాశివరాత్రి శుభాకాంక్షలు తెలిపారు.తెలంగాణ ప్రజలకు గరళకంఠుని దీవెనలుండాలని అయన ప్రార్థన చేశారు. పవిత్ర శివరాత్రి సందర్భంగా శివ భక్తులు ఉపవాస దీక్షను అత్యంత భక్తి శ్రద్ధలతో ఆచరించడం హిందూ సంప్రదాయంలో ప్రత్యేకతను సంతరించుకుందని రోడ్డ విజయలక్ష్మి కిష్టయ్య ఫౌండేషన్ చైర్మన్ రోడ్డ అజయ్ కుమార్ అన్నారు. దేశ,రాష్ట్ర వ్యాప్తంగా శివాలయాలు, భక్తుల శివనామస్మరణతో మారుమోగుతాయన్నాయని తెలిపారు. గరళాన్ని తన కంఠంలో దాసుకుని ముల్లోకాలను కాపాడుతున్న ఆ ఉమాశంకరుని కరుణాకటాక్షాలు తెలంగాణ ప్రజలకుండాలని, సుఖ శాంతులతో జీవించేలా ప్రజలందరినీ దీవించాలని కేసీఆర్ ఆ మహాశివున్ని ప్రార్థించారు. ఈ మేరకు ఆయన బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు.

# మృతురాలి కుటుంబానికి ఆర్థిక సహాయం... కానం ప్రేమ్ కుమార్ గౌడ్

### కొండారెడ్డిపల్లిగ్రామంలో5000రూపాయలుఅందజేసినప్రేవ్‌కుమార్

ప్రజా గొంతుక ప్రతినిధి,మహేశ్వరం(చిక్కిరి.శ్రీకాంత్): కొండారెడ్డిపల్లి గ్రామంలో కుమ్మరి రాములమ్మ నిన్న రాత్రి మరణించడం జరిగింది విషయం తెలుసుకున్న యువ నాయకులు కానం ప్రేమ్ కుమార్ గౌడ్ కుటుంబానికి ప్రగాఢ సానుభూతి తెలియజేస్తూ అంతక్రియల నిమిత్తం 5000 వేల రూపాయలు తండ్రి రవీందర్ గౌడ్ తో ఇప్పించడం జరిగింది ఈ కార్యక్రమంలో పెద్దలు కుమ్మరి సత్యనారాయణ,కానం యాదయ్య గౌడ్ ,శివ,దశరథ్, లింగం, కర్ణాకర్ పాల్గొన్నారు



# శివాలయాన్ని సందర్శించి,స్వామి వారిని

## దర్శించుకున్న దేవరకొండ ఎమ్మెల్యే శ్రీ నేనావత్ బాలు నాయక్‌గారు.



ప్రజా గొంతుక న్యూస్ ఫిబ్రవరి 26,కొండమల్లేపల్లి.మహా శివరాత్రి పర్వదినాన్ని పురస్కరించుకుని నేడు దేవరకొండ పట్టణ పరిధిలోని వ్యవసాయ మార్కెట్ యార్డు ప్రక్కన ఉన్న శివాలయాన్ని సందర్శించి,స్వామి వారిని దర్శించుకోని వేద పండితుల మంత్రోచ్చారణ నడుమ ప్రత్యేక పూజలు నిర్వహించిన దేవరకొండ ఎమ్మెల్యే శ్రీ నేనావత్ బాలు నాయక్ గారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే గారు మాట్లాడుతూ.ఆ పరమశివుని కరుణా కటాక్షాలతో దేవరకొండ మరియు తెలంగాణ రాష్ట్ర ప్రజలంతా సుభిక్షంగా ఉండాలని ఎమ్మెల్యే గారు ఆకాంక్షించారు.ఈ కార్యక్రమంలో నల్గొండ పార్లమెంట్ కోఆర్డినేటర్ సిరాజ్ ఖాన్, మాజీ మున్సిపల్ చైర్మన్లు ఆలంపల్లి నర్సింహ, వడ్త్య దేవేందర్ నాయక్,మాజి ఎంపీపీ బిక్కు నాయక్,యూత్ కాంగ్రెస్ నియోజక వర్గ అధ్యక్షులు కిన్నెర హరికృష్ణ, మాజీ సర్పంచ్ పాప నాయక్,యూత్ కాంగ్రెస్ మండల అధ్యక్షులు సాయి రాథోడ్, పోగిళ్ళ మాజీ ఉప సర్పంచ్ వెంకటయ్య,సుభాష్ నాయక్, మాజీ ప్రజా ప్రతినిధులు, వివిధ అనుబంధ సంఘాల నాయకులు,భక్తులు తదితరులు పాల్గొన్నారు.

# పోలింగ్ విధులను కట్టుదిట్టంగా నిర్వహించాలి..

## కలెక్టర్, జిల్లా ఎన్నికల అధికారి కోయ శ్రీ హర్ష





ప్రజా గొంతుక పెద్దపల్లి ప్రతినిధి :ఎమ్మెల్సీ ఎన్నికల పోలింగ్ విధులను సిబ్బంది కట్టుదిట్టంగా నిర్వహించాలని కలెక్టర్, జిల్లా ఎన్నికల అధికారి కోయ శ్రీ హర్ష సూచించారు.బుధవారం పెద్దపల్లి ప్రభుత్వ జూనియర్ కళాశాల లో ఏర్పాటు చేసిన డిస్ట్రిబ్యూషన్ కేంద్రాలను కలెక్టర్, జిల్లా ఎన్నికల అధికారి కోయ శ్రీ హర్ష పరిశీలించారు.డిస్ట్రిబ్యూషన్ కేంద్రాలలో పోలింగ్ సిబ్బందికి పోలింగ్ సామాగ్రి పంపిణీ చేసే సమయంలో అప్రమత్తంగా ఉండాలని, పోలింగ్ కేంద్రాల్లో ఉన్న ఓటర్ల సంఖ్య ఆధారంగా అవసరమైన సామాగ్రి సదరు పోలింగ్ కేంద్రాల సిబ్బందికి అప్పజెప్పాలని, సెక్టార్ అధికారులు, పోలింగ్ సిబ్బంది ఎన్నికల నియమ, నిబంధనలను తూచా తప్పకుండా పాటించాలని కలెక్టర్ తెలిపారు.అనంతరం కలెక్టర్, జిల్లా ఎన్నికల అధికారి మాట్లాడుతూ, పట్టభద్రులు, టీచర్స్ ఎమ్మెల్సీ ఎన్నికల పోలింగ్ సిబ్బందికి పోలింగ్ సామాగ్రి అందజేసే కార్యక్రమాన్ని పరిశీలించడం జరిగిందని, గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ ఎన్నికలకు జిల్లాలో 36 పోలింగ్ కేంద్రాలు, ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎన్నికల కోసం 14 పోలింగ్ కేంద్రాలను ఏర్పాటు చేశామని తెలిపారు.జిల్లాలో దాదాపు 31 వేల పట్టభద్ర ఓటర్లు, 1100 ఉపాధ్యాయ ఓటర్లు ఉన్నారని అన్నారు. సజావుగా పోలింగ్ జరిగేందుకు సహాయ రిటర్నింగ్ అధికారి ఆధ్వర్యంలో కట్టుదిట్టమైన ఏర్పాట్లు పూర్తి చేసామని అన్నారు. పోలింగ్ కేంద్రాల్లో అవసరమైన సిబ్బందిని నియమించామని అన్నారు.ప్రతి పోలింగ్ కేంద్రంలో సీసీ కెమెరా, వెబ్ కాస్టింగ్ ఏర్పాటు చేశామని అన్నారు. ఎండలు దృష్టిలో ఉంచుకొని ప్రతి పోలింగ్ కేంద్రం వద్ద ప్రజలకు అవసరమైన చల్లని నీరు, క్యూలైన్ల వద్ద టెంట్, ఇతర సౌకర్యాలు కల్పించామని అన్నారు. జిల్లాలోనీ పోలింగ్ కేంద్రాల వద్ద పటిష్ట భద్రత ఏర్పాటు చేశామని తెలిపారు.గ్రాడ్యుయేట్స్, ఉపాధ్యాయ ఓటర్లందరూ తప్పనిసరిగా ఫిబ్రవరి 27న జరిగే పోలింగ్ లో పాల్గొనేందుకు పోలింగ్ కేంద్రానికి వచ్చి, వారి ఓటు హక్కును వినియోగించుకోవాలని కలెక్టర్ పిలుపు నిచ్చారు. జిల్లాలో అత్యధిక పోలింగ్ శాతం నమోదవుతుందని కలెక్టర్ ఆశాభావం వ్యక్తం చేశారు. ఎన్నికలలో మనం వేసే ఓటు మన భవిష్యత్తును నిర్దేశిస్తుందని, ఎటువంటి ప్రలోభాలకు గురి కాకుండా ప్రజలు ఆలోచించి, స్వేచ్ఛగా తమ ఓటు హక్కు వినియోగించుకోవాలని కలెక్టర్ సూచించారు. ఈ కార్యక్రమంలో కలెక్టర్ వెంట అదనపు కలెక్టర్ డి.వేణు, రెవెన్యూ డివిజన్ అధికారులు బి.గంగయ్య,సురేష్, జిల్లా వ్యవసాయ శాఖ అధికారి ఆదిరెడ్డి జిల్లా రవాణా అధికారి రంగారావు, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# ఎస్ ఎల్ బిసి సహాయకచర్యలు వేగవంతం అత్యధిక

## టెక్నాలజీ పరిజ్ఞానాన్నివినియోగించుకోనున్న సహాయక బృందాలు

### రెండు రోజుల్లో టన్నెల్ చిక్కుకున్న వారిని వెలికి తీయడానికి కార్యాచరణం ప్రణాళిక



ప్రజా గొంతుక న్యూస్ ప్రతినిధి / అచ్చంపేట :- శ్రీశైలం ఎడమ గట్టు కాలువ సొరంగం ప్రమాదవశాత్తు చిక్కుకున్న ఎనిమిది మంది కార్మికులను రక్షించేందుకు రెస్క్యూ బృందం పనులను వేగవంతం చేయనున్నట్లు మంత్రులు ఉత్తమ్,కోమటిరెడ్డి తెలిపారు.బుధవారం ఎస్ ఎల్ బి సి క్యాంప్ కార్యాలయం దగ్గర మంత్రులు ఉత్తమ్ కుమార్ రెడ్డి,కోమటిరెడ్డి వెంకటరెడ్డి,పార్లమెంట్ సభ్యులు మల్లు రవి, జడ్చర్ల శాసనసభ్యులు అనిరుద్ రెడ్డి, లతో కలిసి పత్రికా సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి మాట్లాడుతూ ఎస్ ఎల్ బి సి ప్రమాదంలో చిక్కుకున్న వారి ప్రాణాలను రక్షించేందుకు భారతదేశం లోని టన్నెల్ నిష్ణాతులందరినీ రప్పించడం జరిగిందని,వారి సేవలను వినియోగించుకొని సహాయక చర్యలు చేపడుతున్నట్లు వివరించారు. దేశంలో ఉన్నఅత్యధిక సదుపాయాలు ఉపయోగించుకుని సహాయక చర్యలు చేపట్టినట్లు టన్నెల్ లో చిక్కుకున్న వారి ప్రాణాలపై ఆశలు వదులుకోలేదని ప్రాణాలతో బయటకు తీసుకురావాలని ఆశతో సహాయక చర్యలు చేపడుతున్నట్లు వివరించారు. టన్నెల్ లోనీ ప్రమాద ప్రదేశంలో 15 ఫీట్ల ఎత్తు 200 మీటర్ల మేర బురద పేరుకుపోయి ఉండడంతో రెస్క్యూ సిబ్బందికి ఇబ్బందులు ఏర్పడుతున్నందున సహాయక చర్యలు నెమ్మదించాలని తెలిపారు. టన్నెల్ లో ఉన్న నీటిని భారీ పంపులతో బయటికి పంపడం, బురదను తొలగించడం, ద్వారా డిబిఎం ముందుభాగం చెరుకోనున్నట్లు తెలిపారు. డిబిఎం చివరి భాగాలను గ్యాస్ కట్టర్లతో ప్లాస్మా కట్టర్లతో తొలగించనున్నట్లు వివరించారు. ఈ సహాయక చర్యల్లో దేశంలోని మైనింగ్ రెస్క్యూ సిబ్బంది, ఇండియా బోర్డర్స్ ఆర్గనైజేషన్ సేవలను వినియోగించుకుంటున్నట్లు తెలిపారు. ప్రమాదంలోపల చిక్కుకున్న ఎనిమిది మందిని రక్షించేందుకు నిరంతరం చర్యలు తీసుకుంటున్నట్లు వివరించారు. ఆధునిక సాంకేతిక పరిజ్ఞానంపై రెస్క్యూ టీంలు దృష్టి సారించాయని,సహాయక చర్యల్లో ఎక్కడ రాజీ పడకుండా రాష్ట్ర ప్రభుత్వం రెస్క్యూ టీం లకు వెసులుబాటు కలిపించిందన్నారు. ఆర్మీ నేవీ ఎన్డీఆర్ఎఫ్ ఎస్ డి ఆర్ ఎఫ్ ర్యాట్ మైనర్ సేవలను వినియోగించుకొని పూర్తి ప్రణాళికతో రెండు రోజుల్లో సహాయక చర్యలను వేగవంతం చేస్తున్నట్లు వివరించారు. ప్రమాదంలో చిక్కుకున్న కార్మికులను సురక్షితంగా బయట పడేసేందుకు గాను రాష్ట్ర ప్రభుత్వం గడిచిన ఐదు రోజులుగా సర్వశక్తులు ఒడ్డి పోరాడుతుందని, అన్ని వ్యవస్థలను ఇక్కడే కేంద్రకరింప చేసి పనిచేస్తున్న విషయాన్ని ఆయన గుర్తు చేశారు. ఇండియన్ మెరైన్ కమాండో ఫోర్స్ (మార్కోస్ టీం)బలగాలు కుడా రంగంలోకి దిగాయని ఆయన తెలిపారు. తద్వారా సానుకూలంగా పరిణామాలు మారవచ్చని ఆయన ఆశాభావం వ్యక్తం చేశారు.ప్రమాద ప్రదేశంలో నిరంతరం పనులను పర్యవేక్షిస్తున్న జిల్లా యంత్రాంగాన్ని కలెక్టర్ ను ఎస్పీని మంత్రి అభినందించారు.

# ఎల్లలు దాటేలా ఏడుపాయల జాతర

## భక్తులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా చూడాలి జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్





ప్రజాగొంతుక (పాపన్నపేట ఫిబ్రవరి 26)శివరాత్రి పర్వదినం సందర్భంగా ప్రతిష్టాత్మక మహిమాన్విత ఏడుపాయల దుర్గ భవాని మాతను జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ కుటుంబం సమేతంగా పట్టు వస్త్రాల సమర్పించి ప్రత్యేక పూజలు చేశారు. ఇంతకుముందు జిల్లా కలెక్టర్ కు ఆలయ అర్చకులు పూర్ణకుంభంతో స్వాగతం పలికారు. ప్రత్యేక పూజలు అనంతరం జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ మాట్లాడుతూ ఎల్లలు దాటేలా ఏడుపాయల జాతర జరగాలన్నారు. మెదక్ జిల్లా పాపన్నపేట మండలంలోని నాగసానిపల్లి లో ఉన్న ప్రతిష్టాత్మక మహిమాన్విత ఏడుపాయల జాతర శివరాత్రి మొదలుకొని మూడు రోజులు జరుగుతుందని ఈ జాతరకు అధికారులు సమన్వయంతో పనిచేయాలని భక్తులకు ఎలాంటి అసౌకర్యాలు కలగకుండా ట్రాఫిక్, త్రాగునీరు, విద్యుత్, పరిశుభ్రత కార్యక్రమాలను ఎప్పటికప్పుడు అధికారులు పరిశీలించాలన్నారు. భక్తులందరూ మూడు రోజులు పాటు జరిగే జాతరలో ప్రశాంతంగా దర్శనాలు , ప్రత్యేక పూజలు చేసి అమ్మవారి కృపకు పాత్రులు కాగలరని పేర్కొన్నారు. రాష్ట్ర, జిల్లా ప్రజలు పాడిపంటలు సుఖసంతోషాలతో సుభిక్షంగా ఉండాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో అధికారులు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా మహాశివరాత్రి పర్వదిన వేడుకలు.



ప్రజా గొంతుక న్యూస్ ఫిబ్రవరి 26,కొండమల్లేపల్లి.కొండమల్లేపల్లి మండలం ధోనియాల గ్రామంలో మహాశివరాత్రి పర్వదినం వేడుకని గ్రామంలో ఉన్న శివాలయంలో గ్రామ పెద్దలు గ్రామ ప్రజల ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించడం జరిగింది. మహాశివరాత్రి సందర్భంగా శివాలయం ఎదుట మహా యజ్ఞం నిర్వహించి తెల్లవారుజాము నుండి పురోహితులతో దేవదామూర్తుల విగ్రహాలకు ప్రత్యేక అలంకరణ చేశారు. అదేవిధంగా గ్రామ ప్రజల ఆధ్వర్యంలో మహా అన్నదాన కార్యక్రమం నిర్వహించి గ్రామ ప్రజలకు చుట్టుపక్క ప్రాంత ప్రజలకి ఈ యొక్క మహాశివరాత్రి పర్వదిన సందర్భంగా అన్నదాన కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ యొక్క మహా యజ్ఞంలో పాల్గొన్నవారు. కాంగ్రెస్ పార్టీ మండల నాయకులు విప్పులపల్లి జితేందర్ యాదవ్ దంపతులు. మే రెడ్డి అమృత రెడ్డి దంపతులు కాలం వెంకటరెడ్డి దంపతులు కనమౌని లక్ష్మయ్య దంపతులు మహా యజ్ఞం మీద కూర్చొని శివయ్య కళ్యాణం జరిపారు.ఈ కార్యక్రమంలో పాల్గొన్న వారు. మాజీ ఉపసర్పంచ్ ఐతపాక సురేష్ దాసరి యాదగిరి. ఇరిగి విజయ్ కృష్ణ.ఎలిమిలిటి లింగయ్య. గుండాల రమేష్. ఎలిమిలిటి కాశయ్య. కాంగ్రెస్ పార్టీ మండల నాయకులు ఉప్పలపల్లి జితేందర్ యాదవ్. మేరెడ్డి సందీప్ రెడ్డి.గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు

# పిహెచ్ వైటిఎం 2025 ఘనంగా నిర్వహించిన లార్డ్స్ గ్రూప్ ఆఫ్ స్కూల్స్

## ముఖ్య అతిథులుగా పాల్గొన్న డిఆర్డిఓ శాస్త్రవేత్త బి.శ్రీనివాస్ సిద్దల బీరప్ప, శ్రీనివాస్ రెడ్డి








ప్రజా గొంతుక ప్రతినిధి,మహేశ్వరం(చిక్కిరి.శ్రీకాంత్): రంగారెడ్డి జిల్లా మహేశ్వరం లార్డ్స్ గ్రూప్ ఆఫ్ స్కూల్స్ మల్లాపూర్ లో ఉన్న లార్డ్స్ హై స్కూల్ లో రైతుమ్ 2025 వార్షికోత్సవాన్ని లార్డ్స్ గ్రూప్ ఆఫ్ స్కూల్స్ యాజమాన్యం చైర్మన్ సిద్ధల బీరప్ప, వైస్ చైర్మన్ బెర్లు శ్రీనివాస్ రెడ్డి ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథి ప్రముఖ ఆర్ సి ఐ/ డి ఆర్ డి ఓ శాస్త్రవేత్త బి.శ్రీనివాస్ మాట్లాడుతూ లి ప్రతి పిల్లవాడు ఏకాగ్రత కోల్పోకుండా అన్ని కష్టాలను ఎదుర్కొంటూ తమ అపజయాలను మెట్లుగా మార్చుకుంటూ విజయ శిఖరాలకు చేరుకోవాలని కొన్ని ఉత్తమమైన ఉదాహరణలతో పిల్లలకు సూచించారు. అదేవిధంగా ఈ కార్యక్రమంలో మల్లాపూర్ మాజీ కౌన్సిలర్ దండు గణేష్ , యువ నాయకుడు బొర్రా మాధవ రెడ్డి , మహేశ్వరం మీడియా కన్వీనర్ సిల్వేరి సాంబశివ పాల్గొనడం జరిగింది.ఈ యొక్క కార్యక్రమాన్ని ఉద్దేశించి దండు గణేష్ మాట్లాడుతూ లార్డ్స్ విద్యాసంస్థ 20 సంవత్సరాలలో ఎంతోమంది విద్యార్థిని విద్యార్థులను ఉత్తమమైన భావి భారత పౌరులుగా తీర్చిదిద్దారని పొగిడారు మరియు ఈ కార్యక్రమంలో లార్డ్ గ్రూప్ ఆఫ్ స్కూల్స్ చైర్మన్ సిద్ధాల బీరప్ప మాట్లాడుతూ తల్లిదండ్రులకు లార్డ్స్ యాజమాన్యంపై ఉన్న అమితమైన నమ్మకం మరియు ప్రోత్సాహంతో అధ్యాపక బృంద అహర్నిశల కృషి, పిల్లల పట్టుదల మా ఈ విజయానికి కారణాలు. ఈ కార్యక్రమానికి వచ్చిన ప్రతి ఒక్కరికి ధన్యవాదాలు తెలియజేశారు. లార్డ్స్ గ్రూప్ ఆఫ్ స్కూల్స్ వైస్ చైర్మన్ బెర్లు శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ లార్డ్ స్కూల్లో విద్యతోపాటు అన్ని రంగాల్లో రాణించే విషయాల్లో ముందు ఉంటామని తెలియజేశారు.ఈ కార్యక్రమంలో లార్డ్స్ గ్రూప్ ఆఫ్ స్కూల్స్ డిన్ సతీష్ కుమార్ గారు, మల్లాపూర్ బ్రాంచ్ ప్రిన్సిపల్ కొండలరావు , లార్డ్స్ బ్రాంచెస్ ప్రిన్సిపల్స్ మరియు ఉపాధ్యాయుని ఉపాధ్యాయులు విద్యార్థిని విద్యార్థులు మరియు తల్లిదండ్రులు పాల్గొని ఈ యొక్క కార్యక్రమాన్ని పెద్ద ఎత్తున జయప్రదం చేశారు...



# ఘనంగా జననేత పబ్బ మహేష్ గుప్తా జన్మదిన వేడుకలు.

శివంపేట. ప్రజా గొంతుక న్యూస్,ఫిబ్రవరి 26 :మెదక్ జిల్లా.శివంపేట మండల మాజీ జడ్పీటీసీ పబ్బ మహేష్ గుప్తా కు జన్మదిన శుబాకాంక్షలు.రాజకీయ నాయకులలో, నిస్వార్ధంగా, పార్టీలకు అతీతంగా, సేవా కార్యక్రమాలు చేసిన వ్యక్తి మరొకరు లేరు.పదవిలో ఉండి పదవికే వన్నె తెచ్చే విధంగా సొంత నిధులతో మండల ప్రజలకు చేసే సేవా కార్యక్రమాలు వెలకట్టలేనివి.ఎంతోమంది రాజకీయ నాయకులకు ఆదర్శంగా ఉండటం చాలా గొప్ప విషయం.మీలాంటివారు భవిష్యత్తులో మరెన్నో ఉన్నతమైన పదవులు పొంది ప్రజలకు అండగా ఉండాలని అందుకు తగ్గ శక్తి సామర్థ్యాలను కలిగి ఆయురారోగ్యంతో మీరు మీ కుటుంబ సభ్యులు సంతోషంగా ఉండాలని కోరుకుంటున్న శివంపేట మండల ప్రజానీకం.





శ్రీచైతన్య విద్యాసంస్థల వరస మరణాలపై పోలీసులు చర్యలు తీసుకుపోతే రాష్ట్ర మానవ హక్కుల కమిషన్ ను, హైకోర్టును ఆశ్రయిస్తాం.తక్షణమే శ్రీచైతన్య విద్యా సంస్థల చైర్మన్ మల్లంపాటి శ్రీధర్ ను అరెస్టు చేయాలి.పిడి ఎస్ యు.శ్రీ చైతన్య విద్యాసంస్థల విద్యార్థుల వరస మరణాలపై విచారణ చేయాలని, తక్షణమే చైర్మన్ మల్లంపాటి శ్రీధర్ ను అరెస్టు చేయాలని కోరుతూ ప్రగతిశీల ప్రజాస్వామ్య విద్యార్థి సంఘం (పి.డి.ఎస్.యు) ఆధ్వర్యంలో ఈరోజు ఎడిషనల్ డిసిపి నరేష్ కుమార్ గారికి,ఏసీపీ రమణమూర్తి గారికి ఫిర్యాదు చేశారు. ఈ సందర్భంగా లి పి డి ఎస్ యు ఖమ్మం జిల్లా ప్రధాన కార్యదర్శి గోకినపల్లి మస్తాన్ మాట్లాడుతూలి శ్రీ చైతన్య జూనియర్ కళాశాలలో దేగల యోగానందిని అనే విద్యార్థిని ఉరేసుకొని ఆత్మహత్యకు పాల్పడి వారం రోజులు గడుస్తున్నా ఇంతవరకు కేసు నమోదు చేసి, ఘటన కారణమైన వారిని ఎందుకు అరెస్టు చేయడం లేదని అన్నారు. మల్లంపాటి శ్రీధర్ తన ఆర్థిక, అంగ బలంతో విద్యార్థుల మరణాలపై కేసులు నమోదు కాకుండా తప్పించుకు తిరుగుతున్నారని అన్నారు. ఇంకా ఎంతమంది విద్యార్థులు బలైయితే పోలీసులు విద్యాశాఖ అధికారులు స్పందిస్తారో స్పష్టం చేయాలని డిమాండ్ చేశారు. తన ఆర్థిక దోపిడీ ద్వారా ఇంకా ఎంతమంది ప్రాణాలను శ్రీధర్ బలిగుంటాడని ప్రశ్నించారు. అధికారులు స్పందించకపోవడానికి గల కారణాలను సమాజం ముందు ఉంచాలన్నారు. శ్రీ చైతన్య జూనియర్ కాలేజ్, స్కూల్స్ లో నాసిరికమైన భోజనం విద్యార్థులకు మానసిక వేదన వారి తల్లిదండ్రులకు ఫీజుల దోపిడి తప్ప విద్యను అందించడం లేదని అన్నారు. ఇప్పటికైనా పోలీసులు స్పందించి మల్లంపాటి శ్రీధర్ పై హత్య కేసు నమోదు చేయాలని, విద్యాశాఖ అధికారులు ఈ విద్యాసంస్థల్లో రాబోయే విద్యా సంవత్సరానికి అడ్మిషన్ల ప్రక్రియను నిలిపివేయాలని, రాష్ట్రవ్యాప్తంగా ఉన్న శ్రీ చైతన్య విద్యాసంస్థలను ప్రభుత్వం టేక్ ఓవర్ చేయాలని డిమాండ్ చేశారు. లేనిపక్షంలో దశలవారీగా రాష్ట్రవ్యాప్తంగా విద్యార్థి ఉద్యమాన్ని ఉదృతం చేస్తామని అన్నారు. పోలీసులు, జిల్లా విద్యాశాఖ అధికారులు స్పందించి చర్యలు తీసుకోవాలని లేనిపక్షంలో రాష్ట్ర మానవ హక్కుల కమిషన్ ను , హైకోర్టును ఆశ్రయిస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో. పి డి ఎస్ యు నాయకులు. సాగర్ గాంధీ కిరణ్ ,కౌసల్య , విజయ్, ప్రశాంత్ మహేష్ భాను పాల్గొన్నారు.



# ధ్వజస్తంభ ప్రతిష్టాపన మహోత్సవంలో పాల్గొన్న శ్రీరాములు అందెల



ప్రజా గొంతుక ప్రతినిధి,మహేశ్వరం(చిక్కిరి.శ్రీకాంత్): రంగారెడ్డి జిల్లా మహేశ్వరం నియోజకవర్గం బడంగ్ పేట్ మున్సిపల్ కార్పొరేషన్ అల్మాస్గూడ లోని వినాయక హిల్స్ కాలనీలో నూతనంగా నిర్మించినటువంటి శ్రీ భవాని రామలింగేశ్వర, వరసిద్ధి వినాయక, దాసాంజనేయ, నవగ్రహ సహిత దేవాలయంలో ధ్వజస్తంభ ప్రతిష్టాపన మహోత్సవ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు, మహేశ్వరం నియోజకవర్గం ఇంచార్జ్ అందెల శ్రీరాములు యాదవ్ హాజరై శ్రీ రేణుక రాజరాజేశ్వరి పీఠం మెల్లూరి నవీన్ శర్మ గారి ఆశీర్వాదాలు పొందారు. ఈ సందర్భంగా ఆలయ కమిటీ సభ్యులందరూ కలిసి శ్రీరాములుని ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో కార్పొరేషన్ అధ్యక్షులు రామిడి వీరకర్ణ రెడ్డి, రాళ్లగూడెం రామకృష్ణారెడ్డి, మాజీ కార్పొరేటర్లు దడిగ శంకర్, గడ్డం లక్ష్మారెడ్డి, మాజీ కార్పొరేషన్ అధ్యక్షులు చెరుకుపల్లి వెంకట్ రెడ్డి, జిల్లా కౌన్సిల్ సభ్యులు శివారెడ్డి, బిజెపి సీనియర్ నాయకులు ఏనుగు రామిరెడ్డి, కాలనీ అధ్యక్షులు కృష్ణ యాదవ్, కార్యదర్శి సతీష్ రెడ్డి, ఆలయ కమిటీ సభ్యులు మహేష్, పాండు యాదవ్, శ్రీనివాస్ రెడ్డి, కొండల్ రెడ్డి, రాజేందర్ రెడ్డి, సంజీవరెడ్డి, వెంకటేశ్వర గౌడ్, ప్రభాకర్ రెడ్డి, జయేందర్ రెడ్డి, పురుషోత్తం రెడ్డి, బిజెపి, బీజేవైఎం నాయకులు మరియు కాలనీ వాసులు పాల్గొన్నారు.



# కోలగాని వెంకటేశం మృతి సిపిఎం పార్టీకి, తీరని లోటు.

## ఎండి. జహంగీర్ సిపిఎం జిల్లా కార్యదర్శి.

వలిగొండ ఫిబ్రవరి 26 ప్రజా గొంతుక ప్రతినిధి. వలిగొండ మండలంలోని వేములకొండ గ్రామ సీపీఎం పార్టీ.శాఖ కార్యదర్శి భవన నిర్మాణ కార్మిక సంఘం నాయకులు కోలగాని వెంకటేశం మృతి సిపిఎం పార్టీకి వారి కుటుంబానికి తీరని లోటని సిపిఎం జిల్లా కార్యదర్శి ఎండి జహంగీర్ అన్నారు. .వేములకొండ లక్ష్మాపురం గ్రామాల మధ్యన బ్రిడ్జి పై ప్రయాణం చేస్తూ ప్రమాదవశాత్తుతో బ్రిడ్జి క్రింద పడి మృతి చెందిన వెంకటేశం అంత్యక్రియల్లో బుధవారం.ఆయన పాల్గొని నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వెంకటేశం మృతి వారి కుటుంబంతోపాటు సిపిఎం పార్టీకి తీరని లోటని వారి ఆశయ సాధన కోసం వారి స్ఫూర్తితో సిపిఎం కార్యకర్తలు పని చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు మద్దెల రాజయ్య, మండల కార్యదర్శి సిర్పంగి స్వామి, డివైఎఫ్ఐ జిల్లా కార్యదర్శి గడ్డం వెంకటేష్, సిఐటియు జిల్లా సహాయ కార్యదర్శి తుర్కపల్లి సురేందర్, సిపిఎం మండల కార్యదర్శి వర్గ సభ్యులు కందడి సత్తిరెడ్డి, సిపిఎం మండల కమిటీ సభ్యులు కర్ణకంటి యాదయ్య,సిఐటియు జిల్లా నాయకులు రాధారపు మల్లేశం,చేగురి నగేష్, సిపిఎం వేములకొండ నాయకులు పులిపల్పుల మల్లేశం, అడిసెర్లపల్లి ధర్మచారి, కాడిగళ్ల రాకేష్, ఒలికి బిక్షపతి, ఏనుగుల నరసింహ, సంఘపాక బిక్షపతి, తదితరులు పాల్గొన్నారు.



## తెదేపా మహిళా కార్యకర్త కు ఘన నివాళి.

ప్రజా గొంతుక న్యూస్/ బోనకల్ ప్రతినిధి మంద అశోక్‌బోనకల్ మండల కేంద్రంలో జనవరి 31 వ తేదీన జరిగిన ట్రాక్టర్ ప్రమాదంలో గాయపడి చికిత్స పొందుతూ బుధవారం మృతిచెందిన బోనకల్ గ్రామానికి చెందిన లింగం నాగమణి మృతదేహానికి తెలుగుదేశం పార్టీ నాయకులు ఘనంగా నివాళులు అర్పించారు. మృతదేహం పై పార్టీ పతకాన్ని కప్పి నివాళులు అర్పించారు. వారి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలిపారు. వారి కుటుంబానికి పార్టీ ఎల్లప్పుడూ అండగా ఉంటుందని తెలిపారు. నివాళులు అర్పించిన వారిలో మండల కన్వీనర్ రావుట్ల సత్యనారాయణ, జిల్లా నాయకులు నందమూరి సత్యనారాయణ,మండల నాయకులు గంగుల శ్రీనివాస రావు బండి రామారావు రావుట్ల వెంకటాచారి కాంగ్రెస్ మండల అధ్యక్షులు గాలి దుర్గారావు,టీఆరెఎస్ నాయకులు రెడ్డిబోయిన ఉద్దండు తదితరులు ఉన్నారు.



## ఎస్ఎల్బీసీ టన్నల్ ప్రమాద ఘటనను పరిశీలిస్తున్న నాయకులు

ప్రజా గొంతుక న్యూస్ /చౌటుప్పల్ఎస్ఎల్బిసి టన్నల్ పనుల్లో జరిగిన ప్రమాద పనులను పర్యవేక్షించేందుకు వెళ్లినమునుగోడు శాసనసభ్యులు కోమటిరెడ్డి రాజ్ గోపాల్ రెడ్డి ఆయనతో పాటు ఈ సందర్శనలో తెలంగాణ రాష్ట్ర మున్సిపల్ ఛాంబర్ చైర్మన్ వెన్ రెడ్డి రాజు మునుగోడు నియోజకవర్గ ఎన్నికల ఇన్చార్జి పబ్బు రాజుగౌడ్,మాజీ జెడ్పిటిసి చిలుకూరి ప్రభాకర్ రెడ్డి,కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు ఉబ్బు వెంకటయ్య, కాసర్ల శ్రీనివాస్ రెడ్డి,మోగదాల రమేష్, అంతటి బాలరాజు,కొయ్యడ సైదులు, బార్ అసోసియేషన్ అధ్యక్షులు గొడుగు శ్రీనివాస్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.



## ఉపవాస దీక్షలు చేసిన భక్తులకు పండ్లు పంపిణీ చేసిన బత్తుల విప్లవ్

ప్రజా గొంతుక న్యూస్/ చౌటుప్పల్ చౌటుప్పల్ మండల ప్రజలకు కాంగ్రెస్ పార్టీ నాయకులు బత్తుల విప్లవ్ కుమార్ గౌడ్ మహా శివరాత్రి శుభాకాంక్షలు తెలియజేశారు.చౌటుప్పల్ మున్సిపాలిటీ పరిధిలోని వలిగొండ రోడ్లో నూతన శివాలయంలో బత్తుల విప్లవ కుమార్ దంపతులు మహా శివరాత్రి సందర్భంగా మహా శివలింగానికి పాలాభిషేకం చేసి అనంతరం ఉపవాస దీక్షలు చేసిన భక్తులకు పండ్ల పంపిణీ కార్యక్రమం చేశారు.అనంతరం బత్తుల విప్లవ్ కుమార్ గౌడ్ మాట్లాడుతూభక్తి, శ్రద్ధ,మరియు ఆధ్యాత్మికతకు ప్రతీక అయిన మహా శివరాత్రి పర్వదినాన్ని సందర్భంగా మీ అందరికీ నా హృదయపూర్వక శుభాకాంక్షలు. ఈ పవిత్రమైన రోజున భగవంతుడు శివశంకరుడు ప్రతి ఒక్కరి జీవితాలలో శాంతి, ఆయురారోగ్యాలు, సిరిసంపదలు ప్రసాదించాలని కోరారు.మహా శివరాత్రి ప్రతి ఒక్కరు భగవంతుని సేవలో ఉండి,సత్కార్యాల్లో నిమగ్నమై ఉండటానికి చక్కని అవకాశం. ఈ దివ్యమైన రోజు, ప్రతి ఒక్కరికీ ఆధ్యాత్మిక శాంతిని, సమృద్ధిని కలిగించాలని కోరారు.

## శివనామ స్మరణతో మారుమోగిన గుంపుల రామభద్ర ఆలయం

ప్రజా గొంతుక ఓదెల ప్రతినిధి :మహాశివరాత్రి పర్వదినం సందర్భంగా ఓదెల మండలంలోని గుంపుల గ్రామంలో మానేరు తీరాన గల రామభద్ర ఆలయానికి భక్తులు పోటెత్తారు. ఉదయాన్నే వందలాది భక్తులు మానేరులో నది స్నానం ఆచరించి ఆలయంలో దైవదర్శనం చేసుకున్నారు. హర హర నామ స్మరణతో ఆలయ ప్రాంగణం మారుమోగింది. పెద్దపల్లి - కరీంనగర్ జిల్లాలలోని గుంపుల తనుగుల గ్రామాల మధ్య మానేరుపై నిర్మించిన వంతెనకు సమీపంలో గల ఈ ఆలయం, సుదూర ప్రాంతాల నుండి వచ్చే భక్తులను సైతం ఆకర్షిస్తుంది. పచ్చని పొలాలతో ప్రకృతి రమణీయత, విశాలమైన ఇసుక మైదానం తో పాటు ఆలయ సమీపంలో నీటి వసతి కారణంగా భక్తులు ఈ ఆలయ సందర్శనకు ప్రాధాన్యత నిస్తున్నారు. మండలంలోని వివిధ గ్రామాల నుండి మాత్రమే గాకుండా వివిధ జిల్లాల నుంచి ప్రజలు, రోడ్డు పక్కన గల ఈ ఆలయాన్ని సందర్శించడంతో శివరాత్రి పర్వదినం శోభను సంతరించుకుంది. ప్రజలు ఆలయ ప్రాంగణంలోని సీతారామచంద్ర స్వామి మరియు శివుడిని దర్శించుకుని భక్తి పారవశ్యంతో తరించి పోతున్నారు. భక్తులు ఉపవాస దీక్షతో జాగరణ పాటిస్తూ అర్ధరాత్రి లింగోద్భవ సమయానికి శివనామ స్మరణతో పారవశ్యం చెందారు. ఈ సందర్భంగా సుదూర ప్రాంతాల నుంచి హాజరైన భక్తులు మాట్లాడుతూ.. ఆలయ సమీపంలో శాశ్వత ప్రాతిపదికన స్నాన ఘట్టాలతో కూడిన కొలనుతో పాటు, మహిళలు దుస్తులు మార్చుకోవడానికి గదులు నిర్మించాలని కోరారు.పర్వదినం సందర్భంగా భక్తుల సౌకర్యార్థం అధికారులు అదనంగా బస్సులను నడిపించాలని కోరారు. ఉమ్మడి కరీంనగర్ వరంగల్ జిల్లాల నుండి వచ్చే భక్తుల కోసం రవాణా సౌకర్యాన్ని మెరుగు పరచాలని వారు డిమాండ్ చేశారు.ఈ సందర్భంగా మండల కాంగ్రెస్ అధ్యక్షులు మూల ప్రేమ్ సాగర్ రెడ్డి, ఆలయ ప్రాంగణంలో వాటర్ ట్యాంకును నిర్మించిన మల్యాల గ్రామానికి చెందిన దాతలను అభినందించారు. ఈ కార్యక్రమంలో సింగిల్ విండో చైర్మన్ ఆళ్ల సుమన్ రెడ్డి, రెడ్డి రజనీకాంత్, పడాల రాజు, మాజీ ఎంపీటీసీ రమేష్, సంపత్, తదితరులు పాల్గొన్నారు.







## భక్తులతో కిటకిటలాడిన శివాలయాలు.

శివంపేట. ప్రజా గొంతుక న్యూస్, ఫిబ్రవరి 26: మెదక్ జిల్లా. శివంపేట మండల వ్యాప్తంగా ముఖ్యమైన తెలుగు పండుగలో మహాశివరాత్రి ఒకటి ఏటా మాఘ బహుళ చతుర్దశి శివరాత్రి జరుపుకుంటాము. ప్రతినెల కృష్ణ చతుర్దశి మాస శివరాత్రి వేళ కూడా ప్రార్ధనలు చేస్తున్నప్పటికీ మహాశివరాత్రి మరింత ప్రత్యేకమైనది.. ఈ మహా శివరాత్రి పండుగ సందర్భంగా శివంపేట మండల కేంద్రంలోని ప్రాచీన దేవాలయంలో భక్తుల రద్దీ చాలా నెలకొన్నది.. ఉపవాస దీక్ష ఉన్న భక్తులు ఆలయానికి సందర్శించి ఆలయంలో గల శివలింగానికి అభిషేకాలు నిర్వహించి ఉపవాసం దీక్ష విరమించారు.







## ఎమ్మెల్సీ ఎన్నికల పోలింగ్ కేంద్రాలను పరిశీలించిన జిల్లా కలెక్టర్ బి.సత్య ప్రసాద్

ప్రజా గొంతుక న్యూస్ రాయికల్ ఫిబ్రవరి 26జగిత్యాల జిల్లా రాయికల్ మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ పాఠశాల (బాలుర)పోలింగ్ కేంద్రాలను క్షేత్రస్థాయిలో పరిశీలించిన కలెక్టర్ .27/02/25 గురువారం జరగనున్న ఎమ్మెల్సీ ఎన్నికల నేపథ్యంలో పోలింగ్ కేంద్రాలలో ఎన్నికలు సమర్థవంతంగా నిర్వహించాలని సిబ్బందికి పలు పోలింగ్ కేంద్రాలలో సూచనలు చేశారు. పోలింగ్ నిర్వహణ కోసం పూర్తి స్థాయిలో అన్ని ఏర్పాటు చేయడం జరిగింది అన్నారు.పోలీస్ స్టేషన్లో వద్ద బి ఎన్ ఎన్ ఎస్ యాక్ట్ (144) సెక్షన్ అమల్లో ఉంటుందని ఎవరైనా సరే ఎన్నికల నియమవళిని తప్పనిసరి సరిగా పాటించాలని అన్నారు.గురువారం ఉదయం 8 గంటల నుండి సాయంత్రం 4 గంటల వరకు పోలింగ్ నిర్వహణ జరుగుతుందని అన్నారు.ప్రతి ఒక్క పట్టభద్రులు ఉపాధ్యాయులు టీచర్స్ తమ యొక్క ఓటు హక్కును వినియోగించుకువాలి తెలిపారు.కలెక్టర్ వెంట ఆర్డీవో, జివాకర్ రెడ్డి, ఎమ్మార్వో , పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

## ఘనంగా కొండ విశ్వేశ్వర్ రెడ్డి జన్మదిన వేడుకలు

### మండల బీజేపీ పార్టీ అధ్యక్షులు శ్రీనివాసులు



ప్రజాగొంతుక,చౌడాపూర్:చేవెళ్ల పార్లమెంట్ సభ్యులు కొండ విశ్వేశ్వర్ రెడ్డి జన్మదిన సందర్భంగా చౌడపూర్ మండల కేంద్రంలో బీజేపీ పార్టీ ఆధ్వర్యంలో జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించడం జరిగింది.ఈ సందర్భంగా మండల బీజేపీ పార్టీ అధ్యక్షులు శ్రీనివాసులు మాట్లాడుతూ పార్లమెంట్ సభ్యులు కొండా విశ్వేశ్వర్ రెడ్డి జన్మదిన సందర్భంగా మధ్యతరగతి విద్యార్థులను ప్రోత్సహిస్తూ తన వంతు సహాయంగా పేద విద్యార్థులకు చెక్కును అందజేయడం జరిగింది.పేద విద్యార్థులు ఉన్నత స్థాయిలో నిలిచేలా దృఢమైన సంకల్పాన్ని తీసుకొని ముందుకు సాగుతున్న పార్లమెంటు సభ్యులు కొండా విశ్వేశ్వర్ రెడ్డి కి హృదయపూర్వక జన్మదిన శుభాకాంక్షలు అని మాట్లాడడం జరిగింది.ఈ కార్యక్రమంలో బందయ్య,రాజశేఖర్,వెంకటేష్,జనార్ధన్,శివకుమార్,సంతోష్,నర్సింలు,బాలరాజ్,నరేష్,మదన్,చెన్నయ్య,రాము,నరేష్,రఘు,హనుమంతు,నర్సింలు,మహేష్ తదితరులు పాల్గొన్నారు.



## శివనామం తో మర్మోగిన మద్దికుంట బుగ్గ రామలింగేశ్వర స్వామి.

ప్రజాగొంతుక. రామారెడ్డి ప్రతినిధి. కరుణాకర్.కామారెడ్డి జిల్లా. రామారెడ్డి మండలం మద్దికుంట బుగ్గ రామ లింగేశ్వర స్వామి మహాశివ రాత్రి సందర్భంగా స్వామి వారి శివ కళ్యాణం కన్నుల పండుగ గా ఎంతో కామనీయంగా జరిగింది. కళ్యాణం అనంతరం రథోత్సవం జరిగింది భక్తులు పెద్ద ఎత్తనా హాజరైనారు.

**వరంగల్ జిల్లా : చెన్నారావుపేట మండలం ప్రతినిధి (ప్రజా గొంతుక న్యూస్) , 26 ఫిబ్రవరి 2025.**



మండల ప్రజలకు మండల నాయకులకు ప్రజా ప్రతినిధులకు మాజీ ప్రజా ప్రతినిధులకు అధికారులకు పాత్రికేయ మిత్రులకు శివ భక్తులకు మహా శివరాత్రి శుభాకాంక్షలు..?మీ భూక్య గోపాల్ నాయక్కాంగ్రెస్ మండల అధ్యక్షుడుచెన్నారావుపేట మండలం



## ఎస్సెల్బీసి టన్నల్ ప్రమాద ఘటనపై అధికారులతో సమావేశమైన ఎమ్మెల్యే రాజగోపాల్ రెడ్డి


ప్రజా గొంతుక న్యూస్ / చౌటుప్పల్ ఎస్సెల్బీసీ టన్నల్ ప్రమాదం జరిగిన ప్రదేశాన్ని సందర్శించిన మునుగోడు శాసనసభ్యులు కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి.సహాయక చర్యలు చేపడుతున్న అధికారులతో సమావేశం సహాయక చర్యలు చేపడుతున్న తీరు ఎదురవుతున్న సమస్యలపై ఆరా ఘటన జరిగిన తీరును చేపడుతున్న సహాయక కార్యక్రమాలను ఎదురవుతున్న సమస్యలను వాటిని ఎలా అధిగమిస్తున్నామనే విషయాలను వివరించిన అధికారులు.కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి మాట్లాడుతూ సంఘటన జరగడం చాలా దురదృష్టకరం.ఐదు రోజులుగా నిద్ర లేకుండా రేయింబవళు సహాయక చర్యలు చేపడుతున్నారు.కన్స్ట్రక్షన్ ఫీల్డ్ లో నాకున్న అనుభవంతో ఈ సమస్య నుండి బయటపడడానికి దేశవ్యాప్తంగా ఉన్న నిష్ణాతులతో మాట్లాడుతున్నాను.దీంట్లో ఎక్స్పర్ట్ అయిన హర్పాల్ సింగ్ తో ఫోన్లో మాట్లాడా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆదేశాలతో మా మంత్రులు ఉత్తంకుమార్ రెడ్డి కోమటిరెడ్డి వెంకటరెడ్డి దగ్గరుండి సహాయక చర్యల పై సమీక్ష చేస్తున్నారు.ప్రమాదంపై బిఆర్ఎస్ ట్రోల్స్ చేయడం బాధాకరం.10 సంవత్సరాలుగా ఎస్ఎల్బీసీకి ఏమీ చేయని బిఆర్ఎస్ చిల్లర రాజకీయం చేస్తుంది.హరీష్ రావు ఇక్కడికి వచ్చి రాజకీయం చేయొద్దు, సహాయక చర్యల వాతావరణాన్ని చెడగొట్టొద్దని అన్నారు.

# ప్రజలందరికీ శివరాత్రి శుభాకాంక్షలు

## జంపాల రవి బీజేపీ పార్టీ ఓబీసీ ఖమ్మం జిల్లా కార్యదర్శి.

ప్రజా గొంతుక న్యూస్/ మధిర ప్రతినిధి ఇరుగు పుల్లారావు శివతత్వం సర్వ మానవకోటికి సదా అనుసరణీయం ప్రజలందరూ భక్తిశ్రద్ధలతో శివరాత్రి పండుగను జరుపుకోవాలి. ఈ పర్వదినాన భక్తులు చేపట్టే ఉపవాస దీక్షలు,రాత్రి జాగరణ వంటి ఆధ్యాత్మిక కార్యక్రమాలు ప్రతి ఒక్కరిలో ఆత్మశుద్ధిని,పరివర్తనను కలిగిస్తాయి. భక్తిశ్రద్ధలతో శివరాత్రి పర్వదినాన్ని జరుపుకుంటున్న భక్తులందరికి ఈశ్వర కటాక్షం కలగాలని మనసారా కోరుకుంటున్నా.





## రాజరాజేశ్వరుని దర్శించుకున్న ఎమ్మెల్యే...

ప్రజా గొంతుక బచ్చన్నపేట మండలంమహాశివరాత్రి శుభ సందర్భంగా చిన్నరామన్ చర్ల శ్రీ స్వయంభూ రాజరాజేశ్వర స్వామి వారిని జనగామ ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్ రెడ్డి దర్శించుకున్నారు. ఇర్రి రమణారెడ్డి ,బొడిగం చంద్రారెడ్డి,గంగం సతీష్ రెడ్డి,దాసరి కరుణాకర్ రెడ్డి యం.డి ఆజామ్ గుర్రాల లలిత నర్సిరెడ్డి, వంగ మల్లారెడ్డి, దాసరి రాంరెడ్డి,బుషిగంపల చంద్రయ్య , గిరబోయిన అంజయ్య చింతకింది శ్రీనివాస్ రెడ్డి,గుర్రాల కరుణాకర్ రెడ్డి రేణిగుంట వెంకటేష్, గుండ వెంకటేష్,బేజుగాం మహేష్, నక్క రాములు,వంగ తిరుపతి రెడ్డి, నిన్ను హరీష్, తరుణ్ గాదేపాక మల్లయ్య, తదితరులు పాల్గొన్నారు.

## పోలింగ్ కేంద్రాల వద్ద 163 బి ఎన్ ఎస్ ఎస్ ఆక్ట్ (144 సెక్షన్) అమలు...





ప్రజా గొంతుక పెద్దపల్లి ప్రతినిధి : నేడు 27న జరగనున్న ఉపాధ్యాయ, పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల పోలింగ్ కేంద్రాలలో శాంతి భద్రతలు సమర్థవంతంగా అమలు అయ్యేలా ఎలాంటి అవాంఛనియా సంఘటనలు జరగకుండా పోలీస్ శాఖ పూర్తి స్థాయిలో చర్యలు తీసుకుంటుందని రామగుండం పోలీస్ కమీషనర్ ఎం శ్రీనివాస్ ఐపిఎస్., తెలిపారు. పెద్దపల్లి జోన్ లోని ఎమ్మెల్సీ ఎన్నికల నిర్వహణ కోసం కాల్వ శ్రీరాంపూర్, పెద్దపల్లి పట్టణంలో ఏర్పాటు చేసిన పలు పోలింగ్ కేంద్రాలను సీపీ పోలీస్ అధికారులతో పరిశీలించి భద్రత పరంగా చేయవలిసిన ఏర్పాట్ల గురించి అదికారులకు పలు సూచనలు చేశారు. ఈ సందర్భంగా సీపీ మాట్లాడుతూ .. ఎన్నికల ప్రక్రియను సమర్థవంతంగా నిర్వహించేందుకు పోలింగ్ కేంద్రాల్లో ఓటింగ్ ప్రక్రియ స్వేచ్ఛగా, పారదర్శకంగా, శాంతియుత వాతావరణంలో సాగేందుకు పోలీస్ శాఖ విస్తృత ఏర్పాట్లు చేయడం జరుగుతుందని అన్నారు. ఈ యొక్క ఎమ్మెల్సీ ఎన్నికల నిర్వహణ కోసం పెద్దపల్లి జోన్ వ్యాప్తంగా పట్టభద్రులు, ఉపాధ్యాయ ఎన్నికలకు సంబంధించి పోలింగ్ కేంద్రాలు 50, లొకేషన్లు 15 మొత్తం పోలింగ్ స్టేషన్లు 50బి పోలింగ్ కేంద్రాలు ఏర్పాటు చేయడం జరిగిందని అన్నారు. పోలీస్ కేంద్రాల వద్ద బి ఎన్ ఎస్ ఎస్ ఆక్ట్ (144 సెక్షన్) అమలులో ఉంటుందని 200 మీటర్ల పరిధిలో ఆంక్షలు ఉంటాయని ఎవరైనా ఎన్నికల నియమాలు ఉల్లంఘిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని ఎవరైనా ఎన్నికల నియమాలు ఉల్లంఘించినట్లు గమనించిన వెంటనే డైల్ 100 నంబర్కు సమాచారం అందించాలని సూచించారు.

## ఘనంగా గో వృషభ రాజు కళ్యాణం



ప్రజా గొంతుక బచ్చన్నపేట మండలంజనగామ జిల్లా బచ్చన్నపేట పట్టణ శివారు ఎద్దుగూడెంలో జరుగుతున్నటువంటి మహా చండీయాగంలో భాగంగా... బుధవారం గో వృషభ రాశి కళ్యాణం కన్నుల పండుగ జరుపుకున్నారు... ఈ సందర్భంగా గురు స్వామి ఎద్దు ప్రభాకర్, అర్వపల్లి రాధాకృష్ణ శర్మ పంతులతో కలిసి మాట్లాడుతూ... మంగళవారం మహా చండీయాగం 230 పైచిలుకు జంటల దంపతులు సతి సమేతంగా యాగంలో పాల్గొనగా బుధవారం గో వృషభ రాజు కళ్యాణం ఘనంగా జరిపామన్నారు... లోక కళ్యాణంకోసం శ్రీ సీతారామ కళ్యాణమెంతో... ఈ గో వృషభ రాజు కళ్యాణమంతా అని అన్నారు... పిల్లాపాపలతో పాడి పంటలతో... ప్రజలందరూ సుభిక్షంగా ఉండాలని భక్తులు ఈ పండుగ జరుపుతారని... ఈ పండుగ ప్రతి సంవత్సరం ఫిబ్రవరిలోనే 25వ తారీఖున వార్షికోత్సవం జరుపబడుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎద్దుగూడెం గ్రామ శివ భక్తులు, మహిళలు, యువకులు, బంధుమిత్రులు పిల్లాపాపలతో... గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.



## భక్తుడి ప్రాణాలను కాపాడిన పొత్కపల్లి ఎస్సై రమేష్

ప్రజా గొంతుక ఓదెల ప్రతినిధి:ఓదెల మండలంలోని శ్రీ మల్లికార్జున స్వామి ఆలయంలో మహాశివరాత్రి పర్వదినం సందర్భంగా కరీంనగర్ జిల్లా వీణవంక మండలం చల్లూరు గ్రామానికి చెందిన ఒరుసు శ్రీనివాస్ క్యూ లైన్ లో నిలబడి స్వామి దర్శనం చేసుకున్నారు. క్యూ లైన్ లో నిరీక్షణ భక్తుల తాకిడి కారణంగా దర్శనం అనంతరం ఆలయ ప్రాంగణం లోని నిష్క్రమణ మార్గం వద్దగుండెపోటుకు గురై అకస్మాత్తుగా కుప్పకూలి పోయారు. స్థానికంగా బందోబస్తు విధులు నిర్వహిస్తున్న పొత్కపల్లి ఎస్సై దీకొండ రమేష్ పరిస్థితిని గమనించి వెంటనే అతనికి సిపిఆర్ చేసి ప్రాణాలు నిలబెట్టారు. సమయస్ఫూర్తితో సకాలంలో స్పందించి భక్తుడి ప్రాణాలను దేవుడిలా కాపాడిన ఎస్సై రమేష్ చర్యను పలువురు అభినందించారు.

## ఓదెల మల్లికార్జున స్వామిని ప్రత్యేక పూజలు







ప్రజా గొంతుక ఓదెల ప్రతినిధి :రామగుండం పోలీస్ కమిషనర్ శ్రీ ఎం. శ్రీనివాస్ ఐపీఎస్.,(ఐజి) ఓదెల మండలం ఓదెల మల్లికార్జున స్వామి ని పెద్దపల్లి డీసీపీ చేతన ఐపిఎస్., లతో కలిసి దర్శించుకొని ప్రత్యేక పూజలు గ్రహించారు. ఈ సందర్భంగా సీపీ మాట్లాడుతూ.. మహాశివరాత్రి సందర్భంగా ఓదెల జాతరలో భక్తులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా అన్ని ప్రభుత్వ శాఖ ల సమన్వయం తో పూర్తిస్థాయి ఏర్పాట్లు చేయడం జరిగిందని తెలిపారు. ఆలయంలో దర్శనం కోసం వచ్చే భక్తులకు ఎలాంటి ఇబ్బంది తలెత్తకుండా బారికేడ్లు ఏర్పాటు చేసి వరుస పద్ధతిలో అనుమతించడం జరుగుతుందని, దర్శనం కి వచ్చి వెళ్లే ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు కలుగకుండా చూడాలని, ప్రజలు, భక్తులు ఎలాంటి ఇబ్బందులు లేకుండా దేవుని శీఘ్ర దర్శనం జరిగింది అని ఒక మంచి అనుభూతి తో ఆనందం గా వెళ్లే లాగా చూడాలి అని అధికారులకు సూచించారు. వాహన రాకపోకలకు ఇబ్బంది కలగా కుండా తిరిగి వెళ్లే వాహనదారులకు ట్రాఫిక్ ఇబ్బందులు కాకుండా చూడాలని అధికారులకు సూచించారు అన్నారు. ఈ కార్యక్రమం లో పెద్దపల్లి డిసిపి చేతన ఐపీఎస్ పెద్దపల్లి ఏసిపి గజ్జి కృష్ణ, సుల్తానాబాద్ సిఐ సుబ్బారెడ్డి, పెద్దపల్లి సిఐ ప్రవీణ్ కుమార్,పోత్కపల్లి ఎస్ఐ దీకొండ రమేష్, కాల్వ శ్రీరాంపూర్ ఎస్సై,వెంకటేష్ సిబ్బంది పాల్గొన్నారు



రంగల్ జిల్లా జిల్లా : చెన్నారావుపేట మండలం ప్రతినిధి , ( ప్రజా గొంతుక న్యూస్ 26 ఫిబ్రవరి 2025. చెన్నారావుపేట మండల ప్రజలకు , మండల నాయకులకు, ప్రజా ప్రతినిధులకు, మాజీ ప్రజా ప్రతినిధులకు, అధికారులకు, పాత్రికేయ మిత్రులకు, శివ భక్తులకు మహా శివరాత్రి శుభాకాంక్షలు..?వి. విష్ణు బాబు ( ప్రజా గొంతుక న్యూస్ రిపోర్టర్ ) , చెన్నారావుపేట మండలం వరంగల్ రూరల్ జిల్లా.

## అచల యోగ ఫౌండేషన్ ఆధ్వర్యంలో " జన జాగరణ ..."



ప్రజా గొంతుక బచ్చన్నపేట మండలంజనగామ జిల్లా బచ్చన్నపేట మండల కేంద్రంలోని అచల యోగ ఫౌండేషన్ ఆధ్వర్యంలో మహాశివరాత్రి పర్వదినం పురస్కరించుకొని... జన జాగరణ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఫౌండేషన్ గురుస్వామి రా పెల్లి శ్రీధర్ స్వామి మాట్లాడుతూ... అచల యోగ సిద్ధాంతం ఏమనగా విశ్వ మానవ సౌభ్రతత్వము. అన్యోన్య సహకారము అన్నారు. మానవాళికి జనన మరణ కాలచక్రం ఉంటుందని... జననంబట్టి కర్మ. కర్మను బట్టి జననం... ఉంటుందని... కాబట్టి మానవజన్మ ఎత్తినందుకు ఒకరినొకరు అర్థం చేసుకోవాలని... కర్మ సిద్ధాంతం ఉన్నది నిజం కనుక జనన మరణాన్ని అర్థం చేసుకొని... కుటుంబాన్ని అర్థం చేసుకొని... జీవితంలో అనేక లక్ష్యాలను చేదించాల్సి ఉంటుందని అచల యోగ ఫౌండేషన్ తెలియజేస్తుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో అధిక సంఖ్యలో అచల యోగ భక్తులు మహిళలు, యువకులు, చిన్నారులు, బంధుమిత్రులు, అభిమానులు తదితరులు పాల్గొన్నారు.



# కనుల పండుగగా శివపార్వతుల కళ్యాణ మహోత్సవం

ప్రజా గొంతుక బచ్చన్నపేట మండలం జనగామ జిల్లా ,బచ్చన్నపేట మండలం,కోడవటూర్ గ్రామములో ప్రసిద్ధిగాంచిన స్వయంభు సిద్దేశ్వర స్వామి ఆలయం వద్ద శివపార్వతుల కళ్యాణం బుధవారం రోజున కన్నుల పండుగగా జరిగింది. కళ్యాణం లో దేవదాయశాఖ కార్య నిర్వహణ అధికారి చిందం వంశీ,తహసిల్దార్ ప్రకాష్ రావు,గుట్ట చైర్మన్ ఆముదాల మల్లారెడ్డి,ప్రధాన పూజారి ఓం నమశివాయ పాల్గొని అర్చనలు, అభిషేకాలు నిర్వహించారు. శివపార్వతుల కళ్యాణానికి పట్టు వస్త్రములు సమర్పించారు. శివపార్వతుల విగ్రహాలను పూల పల్లకిలో భక్తుల మధ్యన ఊరేగించి అంగరంగ వైభవంగా వేడుకలు జరిపారు. ఈ కళ్యాణం ప్రత్యేక పూలతో అలంకరించిన శివపార్వతుల కళ్యాణం వేదికలో కళ్యాణంలో దాదాపు జిల్లా నలుమూలల నుండి 5000 మందికి పైగా భక్తులు పాల్గొని అర్చనలు,అభిషేకాలు నిర్వహించారు. కళ్యాణంలో వందమంది దంపతులు శివపార్వతుల కృపలో పాల్గొని కోరిన కోరికలు తీర్చాలని మొక్కులను చెల్లించుకున్నారు. ఈ సందర్భంగా ఎంపీ చామల కిరణ్ కుమార్ రెడ్డి, ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్ రెడ్డి, ప్రభుత్వ విప్పు ఆలేరు ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య,చేర్యాల, జనగామ వ్యవసాయ మార్కెట్ చైర్మన్ లు నల్ల నాగుల శ్వేత వెంకన్న, శివరాజ్ యాదవ్, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు నూకల బాల్రెడ్డి, సర్పంచుల పోరం మండలం మాజీ అధ్యక్షుడు గంగం సతీష్ రెడ్డి, వ్యవసాయ మార్కెట్ మాజీ చైర్మన్ మాసాపేట రవీందర్ రెడ్డి, జిల్లా సందీప్, యూత్ మండల అధ్యక్షుడు ఎద్దు హరీష్, గిద్దెల రమేష్, పాలకమండలి సభ్యులు నిమ్మ కరుణాకర్ రెడ్డి, సూత్రపు రామకృష్ణ,వల్లాల సత్యనారాయణ, పెనువెల్లి వెంకన్న, కాంగ్రెస్ పార్టీ మండల ఉపాధ్యక్షుడు మట్టి బాలరాజ్, బోయిని కొండస్వామి, తదితరులు పాల్గొన్నారు.



